Chennapuri Velasam.

చెన్నపురీవిలాసము.

ప్రౌఢప్రబంధము.

బ్రహ్మశ్రీ మతుకుమల్లి నృసింహకవి
ప్రణీతము.

బ్రహ్మశ్రీ
మతుకుమల్లి రఘూత్తమరాయశాస్త్రిగారిచే
ప్రకటితము.

8 అణాలు.

శ్రీరస్తు.

వేణుగోపాలస్సహాయః

శ్రీమదభంగుర శ్రీరంగిత మంగళ త్రిలింగదేశ
వసుధాంగనా శృంగార లలంతికాయమాన ఏల్లూరునగర
రాజధానీ వరభద్రసింహాసనాధీశ్వరులును
శ్రీమద్రాజా బహదరు జమీందారు ప్రభృతి విజయపుర
సముత్తుంగకళ ధకార్కపటునిపతాకాంకిత పేరిణిప్రభా
విశృంఖల వివశ వివిధ దిగధీశ్వరులును
శ్రీమద్వేంకట నారసింహారాయేంద్ర ధర్మపరిగ్రహ
రాజ్యలక్ష్మ్యంబికాగర్భాబ్ధి రాకాశశాంకేశ్వరులును
పట్నాలగోత్ర పవిత్ర నిర్మల బొమ్మదేవరవరవంశ
వారిజవాసరేశ్వరులును నగు
శ్రీమన్నాగవహీశ్వర మహేశ్వరుల నిజాస్థానంబునలస
నిజసభాలంకార హీరవరాలగు మతుకుమల్లి నృసింహ
విద్వన్మణులచే ప్రణీతంబగు
చెన్నపురీవిలాసంబను ప్రబంధంబు
మహోల్లాసంబున గృతియందుకొని లోకప్రఖ్యాతంబుగా
సకలజన మానసోల్లాసంబగునట్లు దుందుభినామసంవత్సర
శ్రావణమాసమున ముద్రింపబడిన దీనిని వారిపుత్రులును
పరోపకారపారీణులు నగు బ్రహ్మశ్రీ మతుకుమల్లి
రఘూత్తమశాస్త్రిగారిచే

ఏలూరు

మంజువాణీముద్రాక్షరశాలయందు అచ్చువేయింపబడి
ప్రచురింపబడియెను.

1920.

శ్రీవేణుగోపాలస్సహాయః

పద్ధతి - ప్రకరణ - విషయాదిసూచిక-

ఈ చెన్నపురీవిలాసంబనునభినవప్రబంధంబునందు

…రూపపద్ధతియు ♦ పూర్వపద్ధతియు ♦ దక్షిణపద్ధతియు ♦
…చ్చిమపద్ధతియు ♦ ఉత్తరపద్ధతియు ♦ సంతరాళపద్ధతియు ♦
…నాలుపద్ధతులును ♦

వాటికాసంప్రసన్నమంబగుస్వరూపపద్ధతియందు

…ంగళప్రకరణంబును ♦ కృతినాయక ప్రకరణంబును ♦
…త్రిప్రకరణంబును ♦ …స్ని నేత ప్రకరణంబును ♦ వీక్షీప్రకరణంబును ♦
…స ప్రకరణంబును ♦ మహిమప్రకరణంబును ♦ …గోరప్రకరణంబును ♦
…రభటప్రకరణంబును ♦ సుభవప్రకరణంబును ♦
…కతప్రవిక్రయిశాలాప్రకరణంబును ♦ బుష్పలావికాప్రకరణంబును ♦
…కటప్రకరణంబును ♦ పనుపదియుమూడు ప్రకరణంబులును ♦

ద్వితీయంబగు పూర్వపద్ధతియందు

…మప్రప్రకరణంబును ♦ …హార్మ్యప్రకరణంబును ♦
…కాప్రకరణంబును ♦ …సేతుప్రకరణంబును ♦
…ఘాస్యవాటికాప్రకరణంబును ♦ …కాదీపస్తంభప్రకరణంబును ♦
…భప్రకరణంబును ♦ పనునేడుప్రకరణంబులును ♦

తృతీయంబగు దక్షిణపద్ధతియందు

…ర్గప్రకరణంబును ♦ సేనాప్రకరణంబును ♦ శతఘ్నికాప్రకరణంబును ♦
…సును ప్రకరణంబును ♦ మంత్రశోలు ప్రకరణంబును ♦
…ర్మాస్థాన ప్రకరణంబును ♦ దక్షిణశాఖానగర ప్రకరణంబును ♦
…స్థసారథి ప్రకరణంబును ♦ పనునెనిమిది ప్రకరణంబులును ♦

చతుర్థంబగు పశ్చిమపద్ధతియందు

…శ్చిమశాఖానగర ప్రకరణంబును ♦ పుస్తకసౌధ ప్రకరణంబును ♦

కొల్వుకూటపుఁ బ్రకరణంబును ♦ వినోదసభా ప్రకరణంబును
ననునాలుఁగు బ్రకరణంబులును ♦

పంచమంబగు నుత్తరపద్ధతియందు

తంత్రీవార్తా ప్రకరణంబును ♦ ధూమశకట ప్రకరణంబును ♦
వైద్యశాలా ప్రకరణంబును ♦ నుత్తరశాఖానగర ప్రకరణంబును
గాత్యాయనీ ప్రకరణంబును ♦ త్యాగరాయ ప్రకరణంబును ♦
ననునాఱుబ్రకరణంబులును ♦

షష్ఠంబగునంతరాళపద్ధతియందు

ముద్రాక్షరశాలాప్రకరణంబును ♦ హూణదేవాలయప్రకరణంబును
ఫోటోగ్రాఫీప్రకరణంబును ♦ ఇలెక్ట్రోగేల్వానిక్మిషన్ప్రకరణంబును
పెద్దినాయునిపేటవీధి ప్రకరణంబును ♦ సప్తకూప ప్రకరణంబును
పుష్పకూప ప్రకరణంబును ♦ జంబూరాతోట బ్రకరణంబును
ఘూర్జరవీథీప్రకరణంబును ♦ టంకశాలా ప్రకరణంబును ♦
మందవెలివీథీప్రకరణంబును ♦ సుగంధద్రవ్యపణ్యవీథీప్రకరణంబును
పెద్దయంగడవీథీ ప్రకరణంబును ♦ గుజరీవీథీ ప్రకరణంబును ♦
కోకలవీథీ ప్రకరణంబును ♦ ముత్యాలపేటవీథీ ప్రకరణంబును ♦
కచ్చాలేశ్వర ప్రకరణంబును ♦ పగడాలవీథీ ప్రకరణంబును ♦
డైమిన్నుజైమిన్నులవీథులప్రకరణంబును ♦ వేశ్యాప్రకరణంబును
ధాతుసాంగారప్రకరణంబును ♦ కప్పలుపోలిశెట్టివీథీప్రకరణంబును
బందీశాలా ప్రకరణంబును ♦ పాఠశాలా ప్రకరణంబును ♦
హూణవాణిజ్యశాలాప్రకరణంబును ♦ దశావతారప్రకరణంబును
ననునిరువదియాఱు ప్రకరణంబులునుంగూడి ♦
యిరువదినాలుగు బ్రకరణంబులును ♦

[illegible]న్నూటముప్పదిరెండు గద్యపద్యంబులును ♦
[illegible]టిలో పదియువొమ్మిది శార్దూల విక్రీడితంబులును ♦
[illegible]నవదిరెండుమత్తేభవృత్తంబులును ♦
[illegible]రువదిరెండునుత్పలమాలలును ♦ ♦
[illegible]ప్పదిరెండుచంపకమాలలును ♦ సీసంబులుపదియేనును ♦
[illegible]దంబులు పదియువొమ్మిదియు ♦
[illegible]తంబులు నిరువది యెనిమిదియు ♦
[illegible] విసూరాతమును ♦ మరియును ♦ స్రగ్విణియు ♦
[illegible]మాలిని యును ♦ స్రగ్ధరయు ♦ మత్తకోకిలయు ♦ పంచచామరంబును ♦
[illegible]గ్ర[illegible]తంబును ♦
[illegible]వృత్తంబులునొకటొకటియును గూడ ♦ నారునుంగలిగి
[illegible]గ్రంథసంఖ్యచే ♦
[illegible]గిపూర్ణంబై సకలజగదేకహృద్యంబగు నీప్రబంధం ♦
[illegible]చంద్రార్కప్రతిష్ఠానిబంధనంబై ♦ బెంపొందుగావుత-

శ్రీ ర స్తు.

శ్రీవేణుగోపాలస్వహాయః,

చెన్నపురీవిలాసము-ప్రథమంబగుస్వరూపపద్ధతి-

——[o]——

అందుమంగళప్రకరణము-ప్రథమము.

——[o]——

శా. శ్రీమద్భీష్మసుతాస్వయంగ్రహ సమాశ్లేషాప్తి నాత్మీయవ
క్షోమధ్యంబున లగ్నమౌఘుసృణపంకాంకంబు వీక్షించు-చో
భామః గౌస్తుభకాంతి కై తవమున న్వావంచించులీలాభిక
స్థేమున్గొల్చెదఁ దోట్లవల్లురిపుర శ్రీవేణుగోపప్రభుః.

మ. సరయస్తంభ భిదార్భటీవిదళదాశాభిత్తిసంధిస్థిరీ
కరణవ్యగ్రసరోజసంభవకరాగ్రక్షిప్తమృత్పిండవి
స్ఫురయోద్ధూతసటాచ్ఛటాచటులజంఝామారుతాభ్రాటుఁ
గ్ఘరభూభ్రంబగుమాల్యశై లన్నృహరిబ్రహ్మంబునన్ బ్రోవుతన్

క. వాణిసలినేణిసతగీ। ర్వాణీఘనశోణి మధురవాణిఁబరమక
ళ్యాణివిపంచీపుస్తక । పాణిన్మదిఁదలతువాణిభవభవపురాణిన్

ఉ. అక్షయదుగ్ధపూరభరి తాంతరమైన సుధాపయోధియ
ప్రక్షురదాగతోదక ఝురంబులులోఁ గొనదేయుదారవా
గక్షతసేవధుల్సుబుధు లన్యకృతు ల్మదిమెత్తురౌటఁదా
దృక్షవిభూతిమత్కృతి గ్రహింపనుతింతుసుధీవతంసులన్.

వ. అని యివ్విధంబునం బ్రాగీప్సిత ప్రబంధప్రతిబంధి ప్రత్యూహ వ్యూహాంధకార విధ్వంసనా హస్కరంబగు నిష్టదేవతా నమస్కారంబును శ్రేయస్కరంబగు సుకవి జనోపస్కారంబు నుంగావించి యత్కించిదభినవ ప్రబంధ నిబంధ నోత్సాహ బంధురస్వాంతుండనై యున్న సమయంబున. ౮

కృతినాయకప్రకరణము * ద్వితీయము

సీ. తనకీర్తిరుచిమరుత్వన్ముఖాశాధీశ,
సౌధరాజికిసుధా చర్చగాఁగఁ
దనప్రతాపోష్మ పద్మభవాండ,మంటపా
భ్యంతరంబునకుదీపార్చిగాఁగఁ
దనగుణశ్రేణి సత్కవికల్పితానల్ప,
కృతికన్యకలకలం కృతులుగాఁగఁ
దనవదాన్యత యాచకనికాయచాతక
శ్రేణికి భూరివారిదముగాఁగఁ

గీ. ప్రబలురాజాబహద్దరు ప్రభృతినిభృత
బిరుదపుంఖితఢక్కా గభీరనినద
భీతభీతాఖిలాహిత వ్రాతుఁడగుచు
బొమ్మదేవరకులనాగ భూవిభుండు. 1

మ. జనులెల్లన్జగతీమహేంద్రుఁడనఁగా సామ్రాజ్యసంపూర్తిచే
ర్కొనవల్లూరువసంతవాడమరియుం గూడూరునాఖ్యాతిగాం
చినరాజ్యంబులసంతతధాన్య ధనలక్ష్మీపూర్ణతన్మించఁగాఁ
దనరున్నాగనరేంద్రుఁడుద్భటభుజోద్దామప్రతాపోన్నతిన్. 2

మను సమరధాటికాసమయ సముంతతఃప్రసృమర పరసహస్ర సేనా పురస్సముత్తంభిత భ్రాంతర మరుద్వశ విభ్రామితా భ్రాపగా విభ్రమాదభ్రశుభ్రతర బిరుదకేతన పతాకాలోకన మాత్రకాతర కాంచీశికపాంశిక కరూశాదె నానాదేశాధీశ్వరుండును నగు నన్మహీపాలచంద్రుని వినుతింపనప్పలుకు చెలికైన నలవియె మఱియును.

ఉ. ఆనరపాలలోక మకరాంకుఁడువేంకట నారసింహరా
ట్సూనుఁడుబొమ్మదేవర విశుద్ధకులాబ్ధి మృగాంకుఁడాబ్రహా
ద్భానుమదీప్తిబూర్ణసిత భానుఁడుకీర్తిఁ బ్రతాపవైఖరిన్
భానుఁడుగాన నాగజనపాలుడు మాడ నృపాలమాత్రుఁడే. ౬

సీ. శ్రీవేణుగోపసం సేవైకహేవాక,
పాకోపనతపక్వ ఫలమనంగ
సర్వాతిశయమహో జ్జ్వలమహారాజాది
రాజరాజశ్రీ విరాజమాన
భోగయమా సీమరాణీగారు సైన్యసా
హాయ్యంబునకుమెచ్చి మాన్యతీయ
ముదమంది కలత్ర మనరాను గౌర్నరుల్
చెలిమివాటిల్లగా సెలవుసేయ
బందరుపురములోపల గలెక్టరు జడ్జి
కర్నలు మొదలుగాగలుగు దొరలు
హిందూనరేంద్రములు యందరుసభజేసి
యహరిమిశోత్సాహ మతిశయిల్ల

రాజాబహద్దరు ప్రభృతి సద్బిరుదాంకు
డురుతర బొమ్మదేవరకులాబ్ధి
చంద్రుఁడౌ నాగరాజన్యదేవేంద్రున
కవిరళంబై భవోత్సవములమర
శాలివాహన మహాశకవత్సరంబులు
గుణవారణమునీందు గణనగల్గు
రౌద్రినామకవత్సరమున నాశ్వయుజీయ
బహుళ పంచమి మందవాసరమున
గీ. భాసురస్వర్ణమయమైన బాహుపురియు
రమ్యకాశ్మీర పట్టాంబరద్వయంబు
ఘనతమీఱ బహూకృతిగానొసంగి
రాన్నృపోత్తముగరిమ నేమనఁగవచ్చు.

సీ. శాలివాహన మహాశకవత్సరంబులు
భుజగజమునిచంద్ర పూర్ణసంఖ్య
బరగుసిద్ధార్థిసంవత్సరంబున మాఘ
బహుళ తృతీసూర్యవాసరమున
గోప్పాకపుర వేణుగోపాలదేవా
లయాగ్రభాగంబున నలఘుపటిమ
బొమ్మదేవర కులాంబుధిపూర్ణచంద్రుండు
పట్నాలగోత్రాబ్జ పద్మహితుఁడు
గీ. ప్రబల రాజాబహద్దరు ప్రభృతిబిరుద
శాలియైనట్టి నాగభూపాలమౌళి

తేజమింపొందఁగ ధ్వజ ప్రతిష్ఠసలిపెఁ
దనరఁ దనకీర్తిఁ యాచంద్రతారకంబు. 10

గీ. అట్టి శ్రీ నాగభూమిపాలావళీవ
తంసకమ్ము మున్నొక్క నిమిత్తంబువలన
విడిన గూడూరు పరగణాపేర వెలయు
జీర్ణరాజ్యంబు మరల నార్జింపఁదలఁచి. 11

గీ. శాలివాహనశాక వర్షములుగుణాగ
జర్షి శశిసంఖ్యగల రౌద్రివర్ష మాఘ
బహుళపక్ష తృతీయ జ్ఞవాసరమున
నిష్టదేవతనర్చించి యెలమి మించి. 12

సీ. ప్రస్థానభేరి నిర్భరభూరిభాంకృతు
లూర్ధ్వనభోంతరమున బోరుకలుగ
హాస్త్యశ్వ రథ భటాభ్యధిక సంరంభంబు
కడిమిచేఁ బుడమి గ్రిక్కడలిపొదల
బిరుదకేతన పటప్రేంఖోళిత ప్రభ
ల్గగనభాగంబునఁ గడలుకొనఁగఁ
గవిబుధ పరిసర బాంధవ మంత్రివర్గము
లావహనారూఢత వరుసఁగదలఁ

గీ. బరమవిభవంబుతో నాత్మపురము వెడలి
పటకుటీర పుంభవదటవియగుచు
గతిపయప్రయాణంబుల ఘనతమీఱ
చెన్నపురిఁజేరి హర్షంబు చెన్నుమిగుల. 13

మ. మహిమం జాకలపేట దాజపురి రామానాయనింగారిచే
విహితంబౌ మహితాగ్రహారమున నావిర్భూతశాఖానికా
యహిమప్రాయతలప్రశోభిత తదీయారామ సౌధంబులం
రహిమీరన్నివసించి యాత్మపరివారవ్రాతముల్గొల్వఁగన్. 14

చ. ఘనతఁగమిస్సెరీదొరల గౌర్నరుగార్లను సెక్రిటేరులన్
గనఁగ గమిస్సెరీజెనలుగారు సిఫారసుసేయ మెచ్చి నె
మ్మనముననుకూర్మి నాన్నృపతిమౌళికి గౌర్నరుమొంటువారు
భూజనులఁరారఁగాఁ హులుసు మొసంగిరి క్రమ్మరరాజ్యమీయఁగన్ 15

వ. ఇవ్విధంబున బునర్లబ్ధాభిమత రాజ్యలాభ ప్రమోదమేదుర
హృదయారవిందకందళిత ప్రసాదసూచక శుచిస్మితాలంకృత
సుముఖారవిందుండై చెన్ననగరంబునం బూర్వోక్త సౌధో
పరిభూమికాభాగంబున దివ్యసభామంటపంబున భద్రసింహా
సనంబున మహేంద్రవిభవంబుల సిరుల నిరవొందుచు సచివ
సామంత బాంధవ కవి విబుధ నికర వీర భటానేకంబు గొ
లువ నిండుగొలువై యుండి

కృతి ప్రకరణము * తృతీయము

మ. ననుమాల్యాద్రి నృసింహభక్త్యుదితనానాశాస్త్రపాండిత్యశా
లిని శ్రీమత్కనకాద్రిశాస్త్రిసుతు ధీలేఖర్షభాచార్యుఁ బా
వనసత్కాశ్యపగోత్ర సంజనితు నాపస్తంబసూత్రు న్సమీ
పనివిష్టున్నరసింహపండితుని సంభావించి పల్కెన్ దయన్ 1

సీ. క్షమవిహరించు వాక్సతిపుట్టినయిలుమ
తుకు మల్లికులమతల్లి కతదస్వ

మోదితుఁ డేంగళా ర్యాదులుమాల్యశై
లనృసింహాకరుణోప లబ్ధవరచ
తుష్షష్టివిద్యావిదులు భవత్పితా
మహులం సుమాధవ కవీంద్రోత్తముఁడభి
నవభారతాది నానాగ్రంథకర్తనీ
తాతనృసింహ విద్వద్వరుండు
గీ. శబ్దశాస్త్రత్రయీయావిచక్షణుఁడునీదు
జనకుఁడైనట్టి కనకాద్రిశాస్త్రివర్యుఁ
డఖిలశాస్త్రార్థవేదినీ వద్భుతప్ర
సిద్ధసారస్వతుఁడవు నృసింహశాస్త్రి. ౨

చ. పురములలోనఁ జెన్నపురి పూర్ణవిలాసము వర్ణనీయ మై
ఖరియుగుఁగానఁ దత్పుర వికస్వరచారువిలాసవర్ణన
స్ఫురణనొనర్పు మొక్క కృతిభూరి గభీరతరార్థగుంభన
ర్మరసభరంబు గా మతుకుమల్లి నృసింహ కవీంద్రశేఖరా ౩

వ. అనిసగౌరవంబుగా నానతియొసంగినం బొంగియభంగురప్ర
మోదతరంగితాంతరంగుండనై యమ్మహారాజదేవేంద్రునకభ్యు
దయ పరంపరాభివృద్ధిగా నొనర్పబూనిన చెన్నపురీవిలాసంబను
ప్రబంధంబునకుం బ్రారంభం బెట్టిదనిన ౪

* సన్నివేశప్రకరణము * చతుర్థము *

శా. శ్రీశోభాద్భుతమబ్ధితీరవసతి స్థేమాభిరామంబునా
నాశాఖానగరాభి శోభిత మభిన్య స్తేష్టికానద్ధర ?

ధ్యాశుంభదభ్రరాజి చెన్నపురి చెల్వారుఁజిరస్ఫూర్తిఁ బలా 1
ణేశాధిష్ఠితరాజధాని మదరాసీయుక్తరాఖ్యగనై

మ. చతురంబై చతురశ్రమండలసమస్థానస్థితంబై మహా
ద్భుతశోభాస్పదమై యభూతచరమై పొల్పారి క్రోశద్వయా
యతవిస్తారమునొప్పురిఁ సపరిణాహస్ఫూర్తిఁ రాణించు నం
చిత పార్శ్వద్వయసాంద్రసౌధనివహశ్రీసన్నికాశ్రేణికల్ 2

మ. వరవప్రావృతమై యుదగ్దిశ నదవ్యాప్తోయము ద్ధ్వస్తమ
స్తరమై తూర్పునదక్షిణంబునసముద్యద్వాంత్రిమర్ద్యమ
గ్గరమూదుర్గమమై ప్రకేచిరి మహాగాధాబ్ధిశాఖాప్రవా
హరయామ్యంబయి యొప్పసప్పరము భేద్యంబై యజేయస్థితిఁ తె

గీ. ఆపురోత్తంసమరయ ముత్యాలపేట
పెదనాయనిపేటనాఁ ద్వివిధమయ్యెఁ
బ్రకటసీమావిభాగవిభక్తవిపుల
విపణికాపణవీథికా వితతమగుచు. 4

చ. అమరఁబురప్రతోళికలకంతట నంతటవిల్పుదిన్నెకం
బములపయి న్వెలింగెడి విభాసితదర్పణపేటికా ప్రదీ
పములలరారు రేలరవి పర్వఁగ దోఁచలేకచిక్కిన
ర్యమకిరణాళిఁబట్టియిరులప్పురిఁగారల బెట్టెనోయనన్. 5

మ. ప్రజవర్ణింపఁబ్రతోళికా విపణికాపణ్యాపణాట్టాలక
ప్రజమందంబరవీథిఁబాసినగరిం బ్రాపించుతారాగణం
బుజగల్మ్మలనిశాముఖంబులఁబురిం బొల్పున్ దివారాత్రిస్పృ
ష్టిజసాధ్యానలవిస్ఫులింగశకలశ్రేణుల్ ప్రదీపావళుల్. 6

అలరు ననుభూతధాత్రి వివిధాఖిలవస్తుమహాసమృద్ధియు
జ్జ్వలమగు తత్పురంబు జలజాతభవుం డధికప్రపంచకృ
త్యలఘుతకాత్మ మెచ్చక తదల్పతరత్యభిరామరేఖరా
జిల మరలన్ సృజింప విలసిల్లు జగద్వలయంబు రాఁదగన్. 7

* వీథీప్రకరణము * పంచమము *

వ. అరయ విశాల మీనగర మానని వేరె నుతింప నేల యం
దిరుదెస మేటి నూతనపులు హెచ్చుగ గచ్చుటరుంగు పంచలు
న్నరపగు నంగణంబులును నారికెళంపుచిటాపు పందిరు
ల్బరగఁగ వీధికాతతమెలర్చె సిదోఁదతదీర్ఘరేఖమై. 1

చ. ఇరుగడ నొక్కటొంటి కెడమియ్యక క్రిక్కిఱిసెంగఁ గొండల
ట్లరుదగు హార్మ్యమాలికల హాస్పతిమార్గము గప్పియొప్పు న
ప్పురవరవీథులం జనులు పూర్ణసుఖాప్తిఁ బగళ్ళనెండ సోఁ
కరయక సంచరింతురు నయంబుగ రెండవఖాముదక్కఁగన్ 2

సౌధప్రకరణము షష్ఠము.

ఉ. బాలికలెల్ల నానగరి బంగరుమేడలలోఁ జరించుచోఁ
జాలకమార్గగామియగు చందురుఁబట్టఁగఁబోయిపట్టఁగా
జాలక నేటికేమి యొకసారితొలంగె తొలంగుగాక రే
యేలిక రేపుపట్టెద మదెంతని పల్కుదు రాత్తముగ్ధతన్. 1

చ. కువలయపత్రలోచనలఁగూడి సుఖించుచు కేళికారస
ప్రవణనిజాంతరంగులు పరంగులు నిల్వఁగ సత్తభూమికా

భవనములొప్పు భూరిబిలవారిచరత్సురసిద్ధ దంపతీ
నివహము లైనతార ధరణీధర మందరశైలముల్బలెన్. 2

క. వరతత్పుర రుచిరోన్నత । తరసౌధవిటంకసంతతవ్యాఘుంతో
పరచితకిరణమాశశినలు । పరయక పామరులు హరిణమందురు దానిన్ 3

మ. లలనల్ ప్రోన్నతసౌధశృంగముల మోప్రిలంబొల్చుద్యోవా
[హినీ
పులినశ్రేణులనాడఁబోయి తమసొంపుంబెంపునిష్పందదృ
ష్టులచేఁజూచు తురంగగాత్రి తురగాస్యుల్లోనుగాఁగల్గువే
ల్పులవీక్షించి భయంబునొందదుదరంబుల్సొత్తురాప్రోలునన్ 4

* మహిమప్రకరణము * సప్తమము *

మ. ఎరణాయూరుసుగత్తివాకయడ యారెన్నెళుంబూరుమే
త్తిరుపట్టూరునురాయపేట తిరువల్లిక్కేణిచేపాకయు
న్బరశుంవాక పరంగికొండ మరిక్మష్టాంపేటయున్ లోనుగాఁ
బురిచుట్టన్ విలసిల్లునాటుపురముల్ భూతిందదేకాకృతిన్. 1

సీ. కుంభకోణము కల్లికోటకర్ణోలుబ
ళ్ళారిచిత్తూరు సేలంబుకడప
కబడాలబందరు కనరామధుర తిన్న
వల్లియు తిరిచెనాపల్లిమఱియుఁ
గోయముత్తురుమంజకుప్పంబు నాగచెం
గల్పట్టు నెల్లూరనల్పపటిమ
వఱలుగుంటూరుబందరును రాజమహేంద్రి
వరము నాఁగవిశాఖపట్టణంబు

గీ. నసఁగశ్రీకాకుళము గంజమునఁగఁబరఁగు
నిరువదియు రెండు జిల్లాం[illegible]రు
రాజకార్యంబులకునెల్ల రాజధాని
యాపుర ప్రభవముభువినసదృశంబు. 2

పురికంజుట్టునుబశ్చిమోత్తర దిశాభోగంబులన్ లోహము
ల్గరిచన్ బూన్చినయంత్రకూటముల పైఁగన్పట్టునాత్మాహితా
మరలోకంబడి[illegible] సమ్యగ్ధూమాశ్మతఘ్నుల్ బలెం
బరమప్రాంశుతరాగ్నియంత్రగసుధా బద్ధేష్టికాస్తంభముల్ 3

పౌరప్రకరణము - అష్టమము

భేరీలన్నెనపించు పెద్దకడుపుల్ప్రేఁగాబృహద్భీజపుం
భారంబుందమ మందయానములకుంబ్రాపై విజృంభింపఁగా
భూరిప్రౌఢిమహావృ[illegible] బోలంవినోదింతురా
భేరీలాడిగఁగొందఱంగములగోభృత్తుండిభుల్ తుందిభుల్. 1
కచభారంబతిభారమాకచభరా ఖర్వాతిగర్వారియా
కుచభారంబరయంగఁ దత్కుచకుచాక్షుద్రోరుభారాతిభా
రచితంబాకటిచక్రమాటఁ దగుమందక్షీణయానాభిశో
భిచమత్కారములందుఁ దుందిభలకాబేరీవణిక్స్త్రీలకున్. 2
తేలికపారులయ్యరవదేశపు చుట్టుముపాగలొప్పనం
గిలుపదాగ్రసీమఁదులకింపఁగముచ్చెలు కాళ్ళఁజేరుమా
లాలుధరించి సోయగములంబురవీధులఁబొల్చు రెడ్డిపీ
లాలఘుతార్థరేఖమొదలారులు పిళ్ళలుసెట్టినాయకుల్. 3

ఉ. పొద్దున లేచి కుంటలకుఁ బోయి మొగంబులఁ బొదిమివచ్చి వే
ల్పద్దులు పుల్లసీరలు నుజాలఁగఁ దాల్చి విహాగ కువీడెముల్
కొద్దిగ జేసిలోన బలుగోచులు పైబురిచుట్లు నొప్పఁగాఁ
బద్దులతోఁ జరింతురరవల్ పురవీధుల బేదమున్నగన్.

క. పురవీధుల హాస్యరస
స్ఫురణకుఁ బాత్రులయి తిరుగుచుందురు రెప్పుకుగొం
డఱు నేనుఁగుఁగాళ్ళుఁగల
పురుషులు వనితలు నుష్లితపు స్నడకలతోన్.

చ. పసుపు నునూనె మేనులను బొమ్ముపయిన్ నలుగిప్పపిండి రు
ద్దిసలిపినారికేళవనదీర్ఘికలందిగి తీర్థమూడియు
య్యసమపుకేలుగంటసిరుదంటఁగఁ దీర్ఘపుగిండిరొండిపైఁ
బూసఁగఁగనింప్లు సేరుమరు ప్రొద్దుటిప్రొద్దులదాల్చిడాంగనల్.

చ. తెలతెల వేగ మేలుకొని తీర్థపుగుంటల కేగిదోవతుల్
తలతల నొప్పగానుతికి తాపలపై నిడి తానమాడి తా
వులఁబది రెండుపుండ్రములు పూనిగృహంబుల సేర్చివీట తాఁ
దులపయినాఁటవై తురు మఙంగిడి చేతులఁదట్టివైష్ణవుల్.

వీరభటప్రకరణము నవమము

చ. పటిమఁ బురోపకంఠతటవాటికలన్వడి బొర్లుదీరియు
ద్భటసుభటచ్ఛటాపటలదాటులు రేపునుమాపు బాహుసం
ఘటితములౌ తుపాకుల చకచ్చకలొప్పఁగ వాతు సేయని
ష్కుటకుటజప్రతిధ్వనిగఘూర్ణిలు ఘైర్ణఘళ త్ఘళధ్వనుల్.

కుమరుగసందునందుఁబుసిగుప్తికినిల్చిఁగ వీరరౌద్రిసం
పదలనెసంగుపోలీసుల బంటులొాగింబడునిద్దరల్పపుం
గుదియలుప్రానిలాగులును గుత్తపుకంచుకముల్ ధరించువా
రదయుతఁగాలకింకర భయాంకగవృత్తిఁజరింతురెంతయున్. 2

ఉపవనప్రకరణము దశమము

వేణికాంచత్సుహీ శ్రేణికామ్రేడిత
వేణుకాండాతతా వృతులుగలిగి
సురసాలనిభనూతన రసాలముఖచారు
తరసాలషండ సంతతులుగల్గి
మల్లికాదిగపుష్ప వల్లికాలోకమ
తల్లికామంట పోద్యమముగల్గి
యాళీభవత్పద్మపాళీవినోద
స్మరాళీరుచిర దీక్షకాళిగల్గి
గీ. నారికేళవనంబులు నగరిచుట్టు
గాన్పించుచునొప్ప చీకటుల్ గడలుకొనఁగ
మెరుగులప్పరిమగువలై మెలఁగుకతన
మొగులుగిన్కను బురిచుట్టు ముట్టెననఁగ. 1

గీ. తద్వనంబులనెత్తు నేతములు సారె
నెగయుటయు వ్రాలుటయును వర్ణింపఁదగును
భువినధఃపురి దివినిస్వఃపురియటంచు
నభినయించువనేందిరా హస్తలీల. 2

చ. పురివెలిపేటలం దనుపఁబొల్పగు నారికెడంపుతోటలం
దిరవగుబంగళాల కొకరిద్దఱుమువ్వురు లంజయాండ్రతో
వరశకటాప్తినేగి ధనవంతులు నాగరులెల్లరాత్రులం
బరగసుఖింతురెప్డు మధుపాన రతోత్సవవిభ్రమోన్నతిన్ 3

మ. పురికిందక్షిణ పశ్చిమంబుల వనాభోగంబులుంజూడ గా
ర్నరులుం గర్నలు సెక్రిటేరులు కమాన్డర్లింక జడ్జీల్కలె
క్టరులుం బాదరులుంగమీషరులు మేస్త్రిల్ [illegible] గా
దొరలుండందగుబంగళాలు చెలువొందున్నారువేలుందగన్ 4

శాకతక్రవిక్రయికా ప్రకరణము - ఏకాదశము.

చ. తికముకసైటఁజాఱు చనుతిత్తులు గంతులువ్రేయ స్వర్ణ గం
డ్లకుసరితూట్లవ్రేలుచెవులన్ బెనుగమ్మలుతూఁగధూమవ
త్రికలుషవీటికాశన శితప్రచలాధరలై చరింతు రిం
చుకవడిశాకవిక్రయిక శూద్రజరద్ద్రవిడాంగనల్ పురిన్ 1

సీ. పడఁతిరో తగుచల్లపిడతకువెలయెంత
పెద్దదుడ్డటువైచి పేర్మిఁగొనుము
తరుణి నీపెరుగుముంతలుపల్చనైనవి
తోడుగూడినవవి చూడుమింక
కలికిరో పాలిండ్లఘనతఁజెల్వగుఁగదా
పాలిండ్లజూడ మాపటికిరమ్మ
వనజాక్షి నీవెన్న వలపుబూన్పవెప్రీతి
స్నేహముగలచోట నెరయువలపు

గీ. లనుచు రసనర్మ మర్మభావాన్వితముగ
వన్నెగాండ్రిచ్చు చతురంపు ప్రశ్నములకు
వరుసననుగతములుగ నుత్తరములిడుచు
చల్లలమ్ముసురప్పారి గొల్లచెలులు. 2

పుష్పలావికాప్రకరణము ద్వాదశము

మొల్లలుమల్లెలున్మరువముల్ దవనంబులుమించు గొజ్జఁగుల్
సల్లలితంబులైన విరజాజులు జాజులు సంపెఁగల్ సము
త్ఫుల్లములైన గన్నెరులుఁ బూన్చిన చిత్రపు చెండులెత్తులుం
హల్లక పద్మమాల్యములు నమ్ముదు నప్పరిఁబుష్పలావికల్ 1

కవితామోదభరానుగ భ్రమరఝంకారంబు లింపొందఁగా
లలితా మాల్యలతాంతమాల్యములు గేలన్ గ్రోలలుంబూనివీ
ధులలోఁ గ్రుమ్మరుఁ దూక్ష్యముల్ మొరయఁజేతో జాస్త్ర
[ముల్ పేర్మి వా
టిల నేగించెడి తజ్జయోందిరలమాట్కిం బుష్పలావీతతుల్. 2

అలిగెదుతనువల్లి నంటిసంతలతాంగి
చిలుకు చేపోఁకపుష్పిణికిరజము
గణికలపై మాకుఁ గలదుకూర్మిమృగాక్షి
మాజాతులనుగన్న మరలఁగలవె
పద్మినీజాతి గన్పడదేమె పద్మాస్య
తావులచేదానిఁ దగఁదెలియుము
సకియ నీయలరుదండకుఁ గోరివచ్చితిఁ
దగువెలపెట్టి నా దండగొనుము

గీ. టంచు సాకూతవిటవచనానురూప
చతురతర నర్మ గర్భమోచాసమాన
చారువాచా చమత్కృతుల్ సలిపి పుప్పొ
లమ్మెదరు పుష్పలావిక లప్పురమున.

శకటప్రకరణము-త్రయోదశము.

మ. చతురశ్వద్విహయాన్వితంబులు చతుశ్చక్రాభిరామంబుల
చిత చిత్రాంబరసద్వితానకములై చెల్వారు సారట్లను
న్నతిమీఱ న్విహరించు నన్నగరి నానాదేశభూపాల సం
హతి తత్పూర్వభవేక్షణాభ్యుపగతాశాధీశులన్ బోలుచున్.

గీ. పేద మున్నుగ నెక్కిన పెట్టెబండ్లు
లెట్టులెద్దులఁబూన్చ సత్వరతఁ బఱచు
గిఱగొనుచువచ్చుఁ బ్రజ తోలఁగించు పగిది
మ్రోఁగుచు నిరంతరముగ గతాగతముల.

మ. సకియల్లోవెలయఁగ బయిన్నితిఁటచ్ఛన్నంబులై పేటికా
శకటవ్రాతము-వీట ఘుర్ఘరఘనస్వానంబులన్ బర్వ వీ
థికల న్మించులతోఁ బురంబుగను ప్రీతిన్ వచ్చి గజ్జల్లుఁ
బ్రకటస్ఫూర్తిఁ బరిభ్రమించు నిబిడాభ్రశ్రేణిచందంబునన్

గీ. ఇట్టిపోతులఁబోల్కొంచి యెడ్లబండ్లు
పటురయంబునఁ బఱచు నప్పట్టణమున
దత్పురాద్భుత విభ్రమదర్శనైక
రభసపవమాన దేవతా రథములనఁగ.

మ. లలితాకారవిచిత్రవేష రుచిరాలంకార శృంగార మూ
ర్తులు యూరోప్దారసానులున్ దొరలుదోడ్తోసాఁటులెల్లెట్టిచో

స్థలి నారూఢవిమానులై తిరుగు గంధర్వాప్సరః కిన్నరు
ల్బలెఁ గ్రీడింతురు పీటవార్ధికడ లీలారథ్యలన్ సంధ్యలన్. 5

చ. ప్రకటతఁజూడనొప్పుఁ బురి రాత్రులఘోరతరప్రసృతవ్రజ
చ్ఛకట ముఖంబులందు నిరుచక్కఁ ఘటించిన దీపయంత్ర దీ
పికలు పురప్రదీపరుచి విభ్రమధిక్కరణా సహాన్నద
త్ప్రికలుషితభ్రమత్తిమిర దైవతతామ్రతరేక్షణాకృతిన్. 6

స్రగ్విణీవృత్తము.

అంకముక్తేందు బింబాభవక్త్రా బుజో
దంకురస్మందహాసావ గమ్యద్దయా
పంకజాప్తోపమభ్రాజితేజోద్భుతా
రాంకపోలంకృతా రాజ్యలక్ష్మీసుతా. 7

గద్యము-ఇది శ్రీమన్మాల్య నృసింహప్రసాదసమాసాదితసకలశాస్త్ర
సంవిదుపస్కృత సంస్కృతాంధ్ర సాహితీపురస్కృత సరస
సారస్వత చతుర వాగ్ధోరణీ మతుకుమల్లికులమతల్లికా బ్జ
వల్లికా విద్వన్మణి కనకాద్రిశాస్త్రి బుధగ్రామణి
తనూభవాగ్రణి నృసింహవిద్వన్మణి ప్రణీతంబైన
చెన్నపురీవిలాసంబను ప్రబంధంబునందుఁ
ప్రథమంబగు స్వరూపపద్ధతి
సంపూర్ణము.

శ్రీరస్తు.

శ్రీవేణుగోపాలస్సహాయః

ద్వితీయంబగు పూర్వపద్ధతి ప్రారంభము.

అందు సముద్రప్రాకరణము ప్రథమము.

క. పరిపూర్ణ ధాన్యధనభా
స్వరతరగూడూరురాజ్య సామ్రాజ్యవిక
స్వరవివిధ విభవజిత కి
న్నరపతివాఃపతి మహేంద్ర నాగనరేంద్రా. 1

వ. అవధరింపుము. 2

ఉ. ఆపుటభేదనంబునకు నారయఁ దూర్పునఁ దీవ్రవాత వి
క్షేపవిఘూర్ణితోర్మిచయజృంభిత భూరిగభీరఘోషణా
టోపముతోఁ బయోధి నెగడుం దదశేషపురాధిరాజతా
ధ్యాపయికానిశధ్వనదయత్న భవాద్భుతదుందుభిస్థితిన్ 3

ఉ. భ్రాంతివహించు నొక్కపుడు బాయఁడు చెంతవసించు నానదీ
కాంతుఁడు జాలిమైకొనఁగ గామిక్రియన్నగరీమతల్లి మే
ల్గాంతికిఁ జిక్కి చూపు నధికంబుగ నూర్మిభుజాముఖోచ్ఛల
ద్దంతురశీకరస్తబకదంభసముజ్జ్వల మౌక్తికాంజలుల్. 4

ఉ. తుంగతఁ గెల్వఁ జింగి కెగఁ దొట్టిసముద్ధతిఁ బొంగుసాగరా
భంగతరంగభంగికలు ప్రాంతగసౌధపదాంతఘట్టనన్
భంగమునొంది లజ్జపడుభంగి విలీనములై చనున్సదా
భంగురవృత్తులౌ జనులు వాంఛితలాభములన్ భజింతురే. 5

ఉ. శ్రీ మెఱయంగ నంకమునఁ జెల్వగు తద్వరదుర్గలక్ష్మి న
క్షౌమవిసర్పితాంబు పరిఘాభుజమండలిఁ జేర్చి పుత్రికా

ప్రేమఁ దనర్చు నంబునిధి చేమఱు విద్రుమశంఖశుక్తి ము
క్తామణి నూలి కాళికుపకంఠము నప్పు డలంకరించుచున్. ౯

తీరహర్మ్యప్రకరణము-ద్వితీయము.

౧. పారావారంబు వ్రాలి
తీరము గనువేడ్క నిక్కి తివిరినమాడ్కిన్
దీరస్థితసౌధములరు
దారంగ ననగు సమున్నతాగ్రములనుచున్. 1

గీ. తీరసౌధధ్వజాగ్రసందీప్తమైన
గుచ్చ్ఛపుకటిప్రారిద్దుతో డనెక్కు మఱి పాలు
వనధిరాజునకెదురుఁ దప్పట్టఁ జేసెదరి
జాలికఁ దమపూన్చు నొక యింద్రజాలమనఁగ. ౨

నౌకాప్రకరణము తృతీయము

శా. వీరస్థోన్నతసౌధరాజికెమరన్ దీండిప్రించుచుం వార్ధిలో
బారుల్దీఱిచియున్న భూరితరుణి వ్రాతంబు చూడంగఁ జె
ల్వారుం దత్పురి బ్ధి రాజపురిహర్మ్య ప్రాసాదసన్నద్ధమై
పోరం దారొక్కని మోహరించిన విధంబుల్లేట తెల్లంబుగన్. 1

శా. ద్వితిస్తంభవిచిత్రితంబులు మహావిస్తారదీర్ఘంబులై
నేత్రానందమొనర్చు నావలుదధిన్వేవేగ బర్వంజగ
చ్చిత్రంబుంగను వేడ్క లేచియసకృద్విస్రంభసంచారియౌ
వృత్తాంతరాతికిలోఁగిదాఁగిన మహోర్వీభృత్తతింబోలుచున్. 2

గీ. సరకునింపను దింపనుసారుసారెఁ
దరులయొద్దకు దరియొద్దకు రుగుపడవ

లోడలకుమేడలకు మైత్రిసొనరఁగూర్ప
నిటునటు చరించుచారుల నెనపివెలయు. 3

క. సంఘములై పొగయోడలు
జంఘాలతఁబఱచునెప్పుడు జలనిధివీచీ
సంఘాతవిహృతి లీలా
లంఘనకృత్తిమి తిమింగిలంబులపగిదిన్. 1

సేతుప్రకరణము చతుర్థము.

శా. శీతప్రోతనిభాతిశాయి సమయప్రోద్దండదండోపరి
స్యూతస్ఫీతవిశాలదారుఫల కాస్తోమంబులన్వారిలో
జాతవ్రాతముదాకఁ గట్టినదిటంపున్సేతువొప్పారుఁబ్రా
గ్ఖ్యాతశ్రీరఘురామ సేతురచనాస్ఫూర్తిందలంపించుచున్. 1

నౌధాన్యవాటికాప్రకరణము పంచమము

ఉ. అప్పురినోడరేవున ననంతములైన యశేషధాన్యపుం
దిప్పలుసూడనొప్పనతిదీర్ఘగృహోజ్జ్వలధాన్యవాటినె
ల్లప్పుడుకూర్మిపంటలపొలందిపురేందిరఁ జూడవచ్చు వోఁ
దెప్పరమౌసమృద్ధినటు దెల్పుచుఁదెచ్చినకాన్కలోయనన్. 1

నౌకాదీపస్తంభప్రకరణము షష్ఠము

మ. పురమార్గంబులమధ్యభాగమున నంభోరాశితీరంబునన్
బరపై యొప్పశిలా వితర్దిపయినుద్భాసించునెల్లప్డు సా
గరధావత్తరికోటికిన్నిశలమార్గంబుం బ్రదర్శింపభా
స్వరదీపంబిడుగచ్ఛగంబ మొకడాశ్చర్యాతిదీర్ఘాకృతిన్. 1

చ. ప్రమదమొనర్చురాత్రుల శిరస్థితదర్పణపేటికాంతర
భ్రమదతిచిత్రదీపనికర స్ఫురణంబలగచ్ఛగంబము

భ్రమయుసురాళిఁగాంచుతఱి బ్రీతిగనారతిఁబట్టుభూరివి
భ్రమనగరేందిరోన్నమితబాహువు మృణాళమునాఁగనుంగొనన్
మ. తనరుంగన్గొనఁదత్సమున్నతపృథుస్తంభాంతరాళంబునన్
జనులెక్కన్ఘటియించు నూర్ధ్వవిలసత్సోపానసంతానమా
ఘనధీభాషితుఁలింగిలీషులు సమగ్రప్రౌఢిసాధింపఁజ
య్యనయిద్ధపురంబుదార్కొనఁ గృతంబౌగూఢమార్గం
[బునన్. 3

సభాప్రకరణము సప్తమము.

చ. ప్రతతరనౌషధీయుతముద్రావకపూరితకాచపాత్రికా
న్వితమువిచిత్రయంత్రపరివీతముగంధకలోహరజ్జుసం
యుతమునుదక్షసేవితము నైతగియౌషధసిద్ధతాపనా
యతనముఁబోలుతాంత్రికసభాయతనంబుపురంబుతూర్పునన్
మ. పెనుపొందున్నగరంబు తూర్పునను సూప్రీమ్కోర్టునాజిన్నికో
ర్టునుసీకష్టమునాఁ గమిస్సరియు నారూపింపనాఫీసులీ
జనలోకంబుఁసర్వధర్మములు సంస్థాపింపనేతెంచిని
ల్పినపాకారియమాంబునాథ ధనరాట్లీలాసభావైఖరిన్. 2
మ. బుధసేవ్యంబులు హేతిభృత్పరిగతంబుల్ధర్మరాడ్దండన
త్ప్రథముల్పుణ్యజనాశ్రయంబులుప్ర చేతస్థానముల్పాశుగా
భ్యధికోద్యోగములర్థపప్రియములుగ్రాక్రీడముల్గాన స
ద్ధీధరన్మించు దిగీశసంసదుపమాస్తిందత్సదస్సద్మముల్. 3
మాలిని. శుభగుణమణిపేటీ సూరిమందారవాటీ
యిభహయఘనధాటీ యింద్రివాహాభఘోటీ

స్వభుజబలకిరీటీ శత్రుభిత్ఖడ్గకోటీ
పరిభుజనపరిపాటీ భవ్యకీర్త్యగ్రశాటీ. 4

గద్యము-ఇది శ్రీమన్మాల్యశైలనృసింహప్రసాదసమాసాదితసకల
శాస్త్రసంవిమర్శసంస్కృతసంస్కృతాంధ్రసాహితీపురస్కృతసరస
సారస్వతచతురవాగ్ధోరణీమతుకుమల్లికులమతల్లికాబ్జవల్లికా
వియన్మణికనకాద్రిశాస్త్రిబుధగ్రామణీతనూభవాగ్రణి
నృసింహవిద్వన్మణి ప్రణీతంబయిన చెన్నపురీ
విలాసంబను ప్రబంధంబునందు ద్వితీయంబ
గు పూర్వపద్ధతి సంపూర్ణము 5

శ్రీరస్తు.

తృతీయంబగు దక్షిణపద్ధతి ప్రారంభము.

అందు దుర్గప్రకరణము. ప్రథమము.

క. శ్రీకోట్లవల్లురీనగ
రాతతమందిరవాసవాధీశ్వరవి
ఖ్యాతయశోజితశరనా
నాతత రతుపారచంద్ర నాగనరేంద్రా. 1

వ. అవధరింపుము. 2

చ. తగునలపట్టణంబునకు దక్షిణభాగమునందసాధ్యమై
నెగడెనుసీమగోటక్రమ నిమ్నముగావసుధాతలాంతరో

పగమయిసంభ్రమద్ద్రఘకవాటపటిష్ఠతరాట్టకూటయం
త్రగణశతఘ్నికాభి నిహితధ్వజసీబహుగుల్మగుప్తమై. 3

మ. పరిఘాఘుత్రితయుత్రికప్రయుతమై భాసిల్లులోకోటలో
బరఁగున్ గాన్లరు మెంటుత్రేజరుదలంపన్మిల్టెరీరిచ్చుచె
చ్చెరఁగొంటాటునులోనుగాఁగల సభల్చెల్వారుబల్ స్టోర్లు వె
క్కుడ సోజర్లవిబారకీసులు ఘరంగుల్బల్విరంగుల్గనన్. 4

గీ. బుడతకీసులు సోజరుల్పొదలుచుండ
బారకీసులగదులు పెంపారుచుండు
శరభశార్దూలహర్యక్ష సంఘఁబిడ
మందరాచలకందరబృందమనఁగఁ. 5

చ. వినుత పరార్థ్యవేషులగు వేలకొలందిదొరల్సముస్నతా
సనములసిల్వ నీలపటసంవృతిమత్ఫలకాళిముందు నూ
ల్కొనలిఖియించు రైటరులుగొల్వఁగ గావన్నరుగొల్వు సేయ నా
ఘనసభ సొంపుగాంచవలెఁ గానివచింపవశంబె యేరికిన్. 6

గీ. సరభసవిసర్పిరాజహంసప్రచార
రాజితంబగు క్రౌంచరంధ్రంబనంగ
సంతత శ్వేతకాయసంచారమైన
ద్వారకఱాగుహాపరంపరదనర్చు. 7

చ. అలమొాక్మెనురసంగిబొంబయియుభర్మాసీమ్ పెగోవబం
గళకోరంగియునాదిగాఁగలుగుప్రఖ్యాతంపుకోస్తాలనా
వలరాకల్నగరీజనంబులకురేవన్ దెల్పురంజిల్లును
జ్వాలసీకష్టనివిష్టకేతనపటు స్తంభాగ్రచేలచ్ఛటల్ 8

సేనాప్రకరణము-ద్వితీయము.

సీ. రణభరంబు కరంబు రహిం భరించినడంబు
బొమిడికంబులు శిరంబుల జెలంగ
రోషంపునవలంపు రుచిముంపనగఁగెంపు
కంకటంపు బిగింపు గరిమనింప
నరిహింసలురిరంసవల మెనస్న ప్రశంస
జల్లడాలసితమాంసఁలతనెసఁగ
ఘటపంక్తి తరుషండముల మదాంకురశుండ
మనఁ దుపాకులకండ ఘనతనుంప
గీ. శ్రేణులై యాజిపరిచితి సేయుచున్న
మిల్టెరీలపటాళము లెల్లఁగుసందు
మూర్తిమంతంబులగుమదమోహలోభ
గాఢకోపాద్భుత వ్యతికరములనఁగ 1

శతఘ్నీకా ప్రకరణము-తృతీయము.

ఉ. దాపగువారిధిన్వెడలి తారు మరోపలఁ జేరఁజూచి యూ
రోపులుకారఁ బెట్టుపొగరున్మకరప్రకరంబులట్లగం
డోపలమండలోల్బణము హాహాన్విధరంబులమూడ్కి వేస్కడం
బ్రాపయిమొప్పనెప్పముపిరంగులబారులుగుండ్లప్రోవులున్. 1
ఉ. యామశతఘ్నిరేయుఁబగలాబలుకోటవినిశ్చితంబులౌ
యామములన్ భీమగనబ్ధిఁబ్రతిధ్వనులున్బవిల్లను
ద్దామతఘంటికాసహాకృతింబయిఘర్ఘరఘోషమీసనా
యామికులంబురప్రబలునారసిపొద్దుఁజరెఁ తు తెంత యున్. 2

శా. దూరద్వీపవణిక్ప్రవర్తితబృహత్పోతాగమంబున్మహో
దారుల్గూర్జరులాదిగాదొరలప్రస్థానంబులన్వ్యర్థవి
స్తారాశ్చర్యములన్విచిత్రజయవార్తల్దెల్పనెల్లప్పుడ
న్నీరంధ్రాభ్రఘనధ్వనద్బహుళశతఘ్నీఘోరనిర్ఘోషముల్ 3

మేడిసు ప్రకరణము-చతుర్థము.

మ. విపులంబైతగుకోటలోపలశిలావేదిన్ జతుస్తంభమం
టపమందాసులుతానుఁడోడితనబిడ్డన్ దెచ్చి యొప్పించుట
ల్గ్రపఁజేకొంటయుఁగన్పడన్నిలుపుమేడీసున్ గనన్ దోఁచుతీం
ద్రపుశ్రీరంగసమాఖ్యపట్టణరణారంభంబులీనాటికిన్. 1

మండ్రోయు ప్రకరణము. పంచమము

మ. అతిపీనాంగుఁడతిప్రమాణ తురగాధ్యారూఢుఁడశ్వాజినా
వృతుఁడంఘ్రిస్పృగవాఙ్ముఖాసిధరుఁడై శోంపొందుమండ్రోలునా
కృతిఁజూడందగియొప్పు నప్పురికవాద్దిగ్భూమి నుచ్చైఃప్రక
ల్పితవిస్తారవితర్దిమీఁదఁదిరువల్లిక్కేణిపెద్రోడ్డునన్. 1

మ. రవిరథ్యంబులఁబోరఁజూచుక్రియదర్పశ్రీవిజృంభించుమే
ల్జవనంబైన హయంబునెక్కి నిఖిలాశాభర్తలన్గెల్వఁగా
దివికిన్బోవఁగఁదట్టివాజినెగయున్ దీకొల్పుచున్నట్టుగా
నవుమండ్రోలుగనంగ నిప్పటికి బశ్యద్విస్మయాపాదిమై. 2

ధర్మస్థాన ప్రకరణము. షష్ఠము.

మ. గ్రసదాశేశ్వరసంసదుద్యమము లిక్కంటాకనిస్సెంటుటా
మ్సుసదర్కోర్టును హేస్టుపోలిసును నాసొంపారునాఫీసులిం
పెసగున్ దత్పురి దక్షిణంపు దెసలోకై కార్యధర్మంబుమే
ల్బొసగన్ జాతిదొరల్ మహి పందగిబాహ్యావద్యానభాగంబులన్

దక్షిణశాఖానగరప్రకరణము-సప్తమము

వ॥ వెండియునాదండధరదిఙ్మండలంబున నఖండనై భవోద్దండం
బులై మెంచుకొని దండినొప్పి సౌధమండలానుమీయమాన ఱ
త్రిత్యజనవిచిత్రవిభవ పరిపాకయగుచేపాయు విపులతరవిపణివీథీ
మతల్లి శ్రేణియగుతిరువల్లిక్కేణియు న[illegible]రోద్యానతరువా
టయగురాయపేటయుఁ బటు[illegible]మప్రభాపహాసితాలకాపురంబగ
మైలాపురంబును నిబిరీసనారికేళవిటపిష్టూటంబగు కృష్ణాంపేటయు
హర్మ్యకూటతిరస్కృతాద్రికూటయగు చింతాద్రిపేటయుహయాణశ్వ
ర సౌధసందోహ భాస్వరంబై పేటలకు నెల్ల పెద్దగు మహాండో
డ్డునను శాఖానగర ప్రకాండంబులు సదృశమండన శోభాఖండాభి
రామంబులై యప్పట్టణంబునకుఁ బాయని తోడునీడల వహువున
నెగడుచుండ గన్నులపండువు సేయుచుండు నందుఁ దిరువల్లిక్కేణి
యందు మున్న మందరణభరాస్పంద రథసంబున సంక్రందననందన
స్యందనం బాందోళికపింఛదామ సుందరంబుగ నతిరయంబునం జ
అపుటవలనంబొడమిన బెడిదంపుబడలిక లుడుపుకొనంగడంగి పా
ర్థసారథియనన్నెగడి యర్చావిభవంబున విశ్రమించిన యా విశ్వగ
ర్భుని యత్యున్నత పురుషప్రమాణంబగు దివ్యమంగళ విగ్రహం
బు రుచిరతర రాజమానవిమానగోపుర ప్రాకారబహుస్తంభమం
టపానీకపతాకికాపుష్కరణీవిలాసంబులునుగనుంగొనుటబహుజన్మ
కృతసుకృతపరిపాకంబునంగాకయూరక యేలచేకూఱుమఱియును. 1

పార్థసారథి ప్రకరణము. అష్టమము.

సీ. అభ్రంలిహాకార విభ్రమస్వీకార
శుభ్రభ ప్రాకార సుభగరుచులు

ఽహితశిలాస్తంభమాలికావష్టంభమంటపౌఘాదంభమంజిమములు
కదగ్రలసమానకనకాచలసమానకలితోజ్జ్వలవిమానకమగ్రతులు
ర్ధాంతగోపురాంతర్ధానగోపురస్పర్ధాళుగోపురప్రాభవములు
. రమ్యభాస్వరకార్తస్వరధ్వజాభివిలసితవికస్వరప్రభావిలసనములు
లపరిష్కారకరణిపుష్కరణిరవణిపార్థసారథిహారికందుప్రథిమజెందు

౬. ప్రథితప్రోన్నత పార్థసారథిగృహాగ్రస్థాయి హైమధ్వజ
గ్రథితాంచితఘంటికాస్తబకసంఘంబుల్ ముహుర్మందపా
వ ధుతిన్ ఘల్లురనంగ నిష్కుటతరూదంచత్ఫలాస్వాదనా
విదురంబౌశుకరాజసారికగయన్విన్విధిక్కీ ఘూర్ల్లునన్. 2

వ. మఱియు నిజభక్తిభావభారభరితభాగవతసార్థసాత్కృత
రుపార్థిసేవధియగు పార్థసారథిమధుమథనునకుం బ్రీత్యర్థం
౦ వైశాఖమాసంబున శుద్ధపక్షంబున సమారబ్ధంబగుసంవత్సరో
త్సవారంభసంభ్రమంబునధర్మకర్తలు భర్మరసపరివర్మితపర్వణాభి
రామంబులు నుత్తంభిత సఫలస్తబకరంభావష్టంభసురుచిర స్తంభ
మాలికా గంభీరంబులు దుగ్ధసింధు ఫేనధవళ తరళ వితానవి
ంబమానకాచమయచిత్రదీపయంత్రమాలికాలంకృతంబులు వికచ
సురభిళవివిధకుసుమదామమంజులంబులు నవిరళనారికేళ దళకలై
ఘటనాపటుతరంబులు నుత్తుంగతరతోరణాకీర్ణంబులునై దివ్య
విమానంబులననుకరించు కాయమానంబులుతదీయ దేవాలయపు
గోభాగ[illegible]ఫులనలుదెసలనుంబొందుబఱచి తన్మం
దిరాళిందంబుమొదలుగ రథ్యాపథంబుసురభిసలిలసిక్తసంమృష్టం
బుగావించి ప్రీతిగృహంబునభినవమంగళాలంకారశోభనంబులు
గానొప్పునప్పురంబుననప్పరమేశ్వరు నేగింపమునుకొనినానావిధమ

ణికందళ ప్రభాసందోహసుందరంబై రోహణ వసుంధరాధరంబ
చందంబునందంబొందు దివ్యస్యందనంబుపైఁ గృతాధిరోహణు
జేసియుగపదాపుంఖితపుంఖానుపుంఖశంఖకాహళపటహడమరుడిం
డిమనిస్సాణనిస్సరన్నిస్స్వానంబులకుం దరు గమర బెదరు గొమర
తిమురుంబ్రియుంపు తెరగంటి తెఱవలుఱువడినొనరించు స్వయం
గ్రహపరీరంభగుంభనంబులకలరిసురగరుడకిన్నరోరగ గంధర్వ సిద్ధ
సాధ్యవిద్యాధరకింపురుషప్రముఖనిఖిలలేఖప్రకరంబులు బహుళాక
రపూర్వకంబుగఁబలుమఱు బలుదెఱంగులం జేయు జయజయశ
బ్దంబులకు నను ప్రాసంబులగు వందిమాగధసందోహసుందర
మందస్తవపారంబులుపరిఢవిల్ల వేడుకఁ దోడుకొను ప్రోశలగ
ద్రావిడవైష్ణవులు గూడికొనియజాండ కోశంబు పేడెత్తనెలు
గెత్తిపాడు దివ్యప్రబంధానుసంధానంబులకుం దోడైనెగడునాస్తి
క సౌవస్తిక భూసురస్తోమభాసురస్వస్తిప్రవచనంబులు నిండారన
లోకనకౌతుకాగతానేకలోకనికరంబుల కలకలంబులు వారింప
వేత్రహస్తులుబరాబరులు సేయుమహనీయమహాత్మ్యవదిదృ
చే నంతరిక్షంబువలన క్షితితలంబునకుందిగిన ఋక్షమండలంబు
కు సదృక్షంబులయిన సురభితైలధారాప్రజ్వలితకరదీపికాలక్షంబ
లు వెలుంగ నొప్పమీఱుధరిత్రీతలరత్నంబుసొంపునకుంజొప
డమివిమానంబులెక్కి యుప్పరంబుననుండి భరతఫణితసరణిబహు
ల తాండవభేదంబులుదంషిగా మెఱసూపు వెలయాండ్రతండ
ములసవిస్మయంబుగా సందర్శించు పురంపురపుసుందరీ సందోహం
బులనిమెసు సందేహంబు ఘాపాదించు ప్రాసాదోపరి పరిక్రీడత్పు
రపురంధ్రికానికరంబులకరకమలంబులచేత వికీర్యమాణంబులగు

రభిళకుసుమపరంపరలవలన సమాగతంబు లైమిళిందబృందంబులు
నవపరిమళలోభ పరిమీళితంబులుగావున మొత్తంబుగాఁదమసిక
ఁజుట్టినపుష్ప కొత్తులన త్రినగిరకలిత కనకకుసుమము[illegible]లుఁగను
వారించుచూడవచ్చినఁ బ్రోడచేడెల కనత్కనక కంకణనిక్వా
ణంబులు గాణింప మాంసలాకలితహల్లోహలహల్లీసకమల్ల కేళీస
ముల్లాసంబు చెలంగఝుడితిజాజ్వల్యమాన హుతవహ యంత్రి
తహీర హిమకరజ్యోతిఃపుంజజంజన్యమానరోచిర్జాలపరిసరణంబు
కులుకు కలికికులుకు చిలకలకొలుకుల నలమిగొని యలుకలుదీ
ర్చు ముదుసలిమగువల జగాజ్ఝర్ఝరాకురాలాపంబు లనువొంద
సుఘనాఘనఘన ఘటాకఠోందీర్ఘనిర్ఘాతఘర్ఘర నిర్ఘోషఘుమం
[illegible]కోలాహలంబులకు బిట్టులికి నెట్టనంగుట్టు
చెడిమట్టుమీఱినొండొండ నెట్టుకొనిదుట్టువడిదట్టంబులుగ నచ్చ
టచ్చటంబఱిపిన నానావిధంబులగు నంగతులు ద్రొక్కమట్ట్రాడు
చుం బట్టినం బట్టువడక కదువడిం బరచుచుం బరుగెత్తు దర్శనా
గతనాగరజనంబెక్కిన శకటంబులకుఁ గట్టిన తట్టులంగాంచి ఘూ
ర్ణిల్లున నగుగ్రామ్యపల్లవాధరల కరతలతాళశబ్దంబు లుబ్బుమీఱి
వీథులందందంద నిలిపిన ప్రూఁబందిరుల నా కందర్పజనకుని నిలిపి
నయెడల నందుంను భాగవతసందోహంబులకుఁ జందనంబులుం
గుంద మందారారవిందమాల్యంబులుం దాంబూలంబులు ఫలం
బులు పానకంబులు వడపప్పులు నర్పించి సంతర్పణంబు సేయుచు
.గర్పూరపూరమిళితంబులగు గందవొడులు నవ్వ్యటాలకు వన్నె
కాండ్రొండొండఁ జల్లులాడ నెల్లెడల మొల్లంబుగ నల్లుకొనుట నందు
ల్లసిల్లు జనంబులెల్ల ఫుల్లకాశకాసనవైఖరిని బొటిల్ల వలమానము

లయపవమాన వేపమాన రథ్యాపార్శ్వభాగ సముత్తంభిత రంభాస్తంభ లలితతరతరుణదళ తాళవృంతానిలంబులు పరిభ్రమజ్జపరిశ్రాంతి నపనయింప నంతటంతట ప్రతిపౌర నిశాంత ద్వారాంతికంబులం గాంతతర కాంతాజనక రాంతలతాంత తంతన్యమాన నీరాజన మంగళంబు లాజంగమాజంగమనియంతకంగీకరింపం జేయుచుం బురప్రదక్షిణంబు సేయించి మరల మణిసౌధాంతరళంబుం బ్రవేశింపంజేసి వివిధభోగ ప్రసాదవినియోగంబుల సకలజనులకుం బ్రమోదం బొనరఁగూర్చునట్టి యప్పార్థసారథిదేవుని మహోత్సవవైభవంబు గనుంగొన్నవారల కిహంబున సకలకళ్యాణకౌతుకంబులబ్బుటయుం గాక కైవల్యంబు కరగతంబై యుండు మఱియును

పృథ్వీవృత్తము—ప్రసిద్ధతరబొమ్మ దేవరకులోద్ధనాగాధిపా
ఖ్యసింధుహరిణాంక వేంకటనృసింహభూపాత్మజ
ప్రసక్తబిరుదీభద్బహదరూరు ఢక్కాధ్వజ
ప్రసంజితబహుప్రధాప్రసృతి భీతవైరివ్రజా

గద్యము—ఇది శ్రీమన్మాల్య నృసింహార్య నాదసమాసాదితసకలశాస్త్ర
సంవిదుపస్కృత సంస్కృతాంధ్ర సాహితీపురస్కృత సరస
సారస్వత చతుర వాగ్ధోరణి మతుకుమల్లికులమతల్లికా
వల్లికా వియన్మణి కనకాద్రిశాస్త్రి బుధగ్రామణి
తనూభవాగ్రణి నృసింహవిద్వన్మణి ప్రణీతంబైన
చెన్నపురీవిలాసంబను ప్రబంధంబునందుఁ
ద్వితీయంబగు దక్షిణపద్ధతి
సంపూర్ణము.

శ్రీరస్తు.

శ్రీవేణుగోపాలస్సహాయః

చతుర్థంబగు పశ్చిమపద్ధతి ప్రారంభము.

అందుఁ బశ్చిమశాఖానగర ప్రకరణము.

ప్రథమము.

• శ్రీపూర్ణతోట్లవల్లూ
రూపవసద్వేణుగోపకారుగృహద్వా
ర్ధాసితసమున్నతామృత
గోపురకృ[illegible]నాగగోత్రారమణా.
వ. అవధరింపుము.

౧. పల్లవరంబును బరిశువాకయుఁ జూళ
మణలిసైదాపేట మాధవరము
చేకారెళ్ళుంబూరు చెలగునందంబాక
నుంగముపాక పరంగికొండ
వ్యాసులవాడయు నడయూరునలపెద్ద
మెట్టుతానాంపేట మేటియైన
కోటూరునను వెలి పేటలావీటికిఁ
బశ్చిమంబైన దిగ్భాగమందు

౨. సౌధహర్మ్యప్రతోళికా సదననివహ
హారిలేఖసమంబులై యభివిసారి
తాయతాన్యోన్యమిళిత రథ్యాభుజాగ్ర
వినఁజెలువొందుననుగు వెచ్చెలులనంగ.

పుస్తకసౌధ ప్రకరణము. ద్వితీయము.

ఉ. పండితమండలంబులకుఁ బంపువుసేయు నశేషకోశముల్
కొండలఁబోలియెల్లెడలఁ గూటగృహంబులనొప్ప భారతీ
భాండగృహంబనాఁగ నొకభాస్వరసౌధముచూడనొప్పెనా
ద్దండతఁబ్రోలుపశ్చిమపుదండ నఖండవిభూతితోటలోకఁ

క. ఆపుస్తక కోశముభువి
భూపస్తవనీయలీలఁ బొలుపగుకాలే
జీపేరనందు లేఁము
హాపుస్తకమభ్రి పుష్పమైతనరారున్.

కొల్వుకూటపు ప్రకరణము తృతీయము.

సీ. పురిఁబశ్చిమమునఁగలెక్టరుకచేరి
విపులతరనాదపస్ఫురదుపవనమున
సప్తపిమునో జ్ఞరుచిర శోభానుభూతి
బరగునుబురేందిరావనీ భవనమనఁగ.

వినోదసభాప్రకరణము చతుర్థము

మ. స్థలజంబుల్జలజంబులున్వనజముల్ శైలాంబుదస్పర్శనా
నలజంబుల్జలభూబిలాంబరదివానక్తంచరంబుల్విరా
జిలనొప్పారుఁబురిన్వినోదసభవాసింజేతనాచేతనా
ఖిల నానావిధవస్తు సంచయసమాకీర్ణాబ్జజాండాకృతిన్.

వ. అదివజియనకుఁదలెకశేరిక కటన్నటకుఁరంటక ఘోంటార్ధ
ఘుంటాఘుంటీభంటాకి పరిగతకురవకావరణవలయితంబును సా
పర్జకపాలసల్లకీ పన్నసహకారసైరేయ సప్తలాసప్తపర్ణ సౌవీర
తలాపారణీ సర్వతోభద్రసక్తుఫలసహాదిసకలసాలసముదయసాంద్ర

ంకులంబునుద్విదళ పనసాలినేబుదళాపిన విరచితాంతరళతరమంట
పోద్వేల్లితోత్ఫుల్లమల్లికాగోస్తనీలవల్యాలివల్లికా నికుంజమంజు
ంబును వరుసచరాంతరసరసికాపార్శ్వ సముచితవిలుంఛిత శ్యా
మాయమానవయవసరేఖాలంకృతంబునునుత్తానముఖ వ్యస్త
కాండపరంపరాతిర్యగానద్ధదండనిబిడ దారుపంజరదుర్లంఘ్యతరో
భయపశుపథపరిష్కృతంబునై రుచిరవిపులంబగు నుపవనంబునం
బవనాయనసహస్ర సంయుతంబై సహస్ర నయనునికాయ్యంబు
పి...మున నంబరతలచుంబిశిఖర కదంబకంబై త్ర్యంబకాచలం
బునుంబోలి యతివిశాలోన్నతభూమికాభ్యంతరాభోగభాగంబ
గుటం బద్మభవాండమంటపంబునకుం బ్రతిభటంబై యొప్పనొ
క్కమహోచ్ఛ్రితప్రాసాదంబునకుంబురోభాగంబు నుభయపార్శ్వ
పరికల్పితకంకరాకారరేఖా పరిష్కృతబగు సోపానపంక్తినెక్కి చ
నియుం...గదగణిత స్నిగ్ధశిలాగణాస్థగితంబగు నంగణంబున
నధ్యాసీనుండగు నొకరాజాధికారపురుషుని నియోగంబుం దర్పిత
కోశపత్రంబున నిజనామకంబులిఖించి తత్సౌధగర్భంబు జొచ్చి
యచ్చటచ్చట నిచ్చలుమచ్చికపెచ్చుపెరుగఁ గాంచి నన్మధ్యభా
గంబునసముచ్ఛ్రత పీఠికోపరిన్యస్త ...కాంతర్గతంబులై దదు
పరిచ్ఛాదకంబులగు నచ్ఛంపు మించుటద్దంబునుండి బయ
లునకుంగానంబడు నొక్కెడ మత్స్యంబులు కచ్ఛపంబులు
మొసళులు భేకంబులు జలూకంబులు నెండ్రిలు నెత్తలు నంచ
లుం జక్కవలుం బాతులుం గొంగలుం, లకుముకులు నీరుపాము
లు శంఖనఖంబులు శంఖంబులు జిల్లలుం గల్వలుం దమ్మలుం
దెమ్మలు నురుగులుం బురుగులు నత్తలు ముత్తెంబులు ముత్తెం

పుచిప్పలు కాకిచిప్పలు నుప్పలుం గవ్వలు చివ్వలు నాచులు బొ్రిచులు మొదలగు జలియద్రవ్యంబులును మఱియొక్కపట్టున రాచెట్టు రాపువ్వు దాచిప్ప రాచిదపలుం ధాతువులును వివిధలోహసారంబులు నానావర్ణ శిలాశకలంబులు లోనగు పర్వతీయ పదార్థంబులు వేఱొక్కకెనల నీల పీత శుక్ల రక్త హరితకపిశ చిత్రవర్ణ మృద్భేదంబులు బుట్టకూ మపుట్టగొడుగులును మొదలగు పార్థివవస్తువులును నింకొక్క నిర్యూహంబున నేనుంగులు సింగంబులు కురంగంబులు లేళ్ళు గుండేళ్ళు గండకంబులు శరభంబులు గొంజగొఱియలు పులులు చిఱుతపులులు రేచులుం గీచులు మన్నులుం దున్నలుం దుప్పలు నేకలంబులు కొర్నాసులు గణుతులు నక్కలు గవయంబులు చమరంబులు మయూరంబులు మర్కటాచ్ఛ భల్లగోలాంగూల బ్రిముఖంబులునగు నాటవిక జంతుజాలంబును నింకొక్క విటంకంబునం గపోత పాలికలంగలవింక కలరవకలకంఠ కలహంస నీలకంఠ చాటకైర కీరకుక్కుటాది శకుంతకులంబులును వేఱొక్క [illegible]లు బెక్కు దీవులమానుసులును మఱియు నొక్క గోపాసిన నేకద్వీపగత వివిధవర్ణ స్త్రీపురుష నికరంబును [illegible]యపవరకంబు [illegible]ంబెఱదీవుల వెలయూండుగ్రి గొల్లిసల్పుటయు నింకొక్కనిర్దంపుటద్దంపుకూటులో నొక పెఱదీవిదొరలు దొరసానులును ననేక చరాచర నిర్జీవ సజీవ జీవలోకంబునుం గలిగి యుదరగతాశేషపదార్థ బృందంబ గావున ముకుంవతుందకంద రంబు చందంబునఁ జెన్నొందుచు వైభవాశ్చర్యంబులకు వై జననంబును జిత్రింబులకుం జాత్రింబును నిఖిల వినోదంబులకు

నిదానంబును విలాసంబులకు నిశద లాస్యరంగబును నద్భుతం
బులకు నధిక లీలా సదనంబును ముఖ్యవస్తువులకు మూలభవ
నంబును నగు నమ్మేడవెడలి మఱల నయ్యధికారి యొసగు చీటి
యా తోటలో వాకిటనున్న మేటిభటునకిచ్చి వానింగడచి లోని
కినతువ నెదుటం బాఱు కఠోరకాలాయస శలాలికావికటఘటితం
బై పంజర ప్రాయంబగు నొక్క విశాలమంటపంబునం జిక్కు
పూటపూటకు నెక్కుడగం బాటించి గాటంబుగ దీటుకొల్పు
జింక చివ్వంగి గొఱియ మేకలు లోనగు వాని మాంసంబుల
గ్రాసంబులు చేకొని మెక్కి పుటపుటనై పొగరెక్కి నిక్కి
దిక్కులుచూచుచుం దమ్ముజూచుచున్న జనులంజూచి యేచి
యీసురేచి తీండ్రించుచు వేండ్రంబుగ గాండ్రు గాండ్రనఱ
చుచుంగుత్తుకెత్తి వృత్తపింగళ కౄరనయనాపాంగరంగంబుల
నంగారంబులు గురియం గులాలచక్ర భంగికాభంగురంబుగ న
వ్యాప సవ్యంబుగ దదభ్యంతరంబునం బరిభ్రమించుచు నిబ్బ
రంబుగ నుబ్బి యుబ్బరంబుగ బొబ్బలిడు బెబ్బులులు రెండు
నుదదంతికంబునం దాదృగ్విధ మంటపంబునం దాదృశంబుగ సం
క్షోభించు తరక్షుద్వయంబును మఱియొక చక్కి శాలాస్తంభ
నిబద్ధంబులగు ఋష్యగవయంబులును వేఱొక్క యెడంగను బె
ఱిదంబగు గర్తంబునం బడి వెడల నేరక బడిబడి నెగసివిగంబడి
దిగులువడి వడిదక్కి నుడివడి బడలునవి నుత్పుల్ల నిబిడరోమ
పటలజటిలంబగుట వికటకంబళ కపటకంచుకావృతంబగునవి
పుంగవంబను నతికఠోర నఖర భల్లంబగు నచ్ఛభల్లంబును వే
ఱొక్క తావున విశాల శాలాంతరాళంబున లోహశృంఖలం

గిట్టంబడి యయ్యింటి వెన్నగాఁడి యొడిసినమోటుటకుంబలెమీ గులఁ బొడవగు మెడ నెగయనెత్తుచుఁ దన్నుంజూచు వారల వె క్కిరించు క్రియనిక్కి పెదవులల్లార్చుచు నురగాళ్ళుగట్టిఁట్టుల తాళ ప్రమాణంబగు చరణ చతుష్టయంబున ధరిణి నవష్టంభిం చి వెనుక కురచనగుతోక వ్రేలంగ్రాలుచున్న గండకమృగంబు ను మఱియొక్క నెలవునం జతుర్దండికాకూటంబున నిచ్చలుం బిచ్చలించు కొండమ్రుచ్చులతోడం గచ్చుకొనుచుం గ్రీడించు మర్కటంబులును వేఱొంట దండనుద్దండంబగు శాఖామండలం బుఃం గంతుమీఱి మెంటుగ నాశ్వాసించు నశ్వతరియును మఱి యు నొక్కతెంకి మంటవిటంకంబులఁ వ్రేలు పేటికల కుహ రతటంబుల విహరించు వివిధవిహంగమ విసరంబులును నింకొక్క పజ్జ దీర్ఘఃయజాషంబున నామిషంబులు మెక్కి మత్తెక్కి ని దురించు కొండచిలువయు మఱియొక్క పెట్టెలోఁ దెట్టెలుగొని ఓట్టెఁడొండం జుట్టుకొని చుట్టల క్రియనెట్టుకొనుచు బిట్టార్పు చుంబుసకొట్టు తుట్టెలుం దాఁచులు మొదలగు సర్పంబులు నుంగనుపట్ట విస్మయంబునకుంబట్టగు నత్తోటగనుగొన్న వారల కు సకలభువనవిలోకనకౌతుకంబు సమకూరుటకు సందియంబు గలుగునె మఱియును, 2.

మత్తకోకిల- తారహీరపటీరశారద తారహారతుషారమం
దారనారదశారదాంచ దుదారపూర్ణయశోధనా
సారసారసపత్రసన్నిభ చారుదీర్ఘవిలోచనా
ధారుణీతలధీసత్కవి దైన్యభారస మోచనా. 3.

చతుర్థంబగు పశ్చిమపద్ధతి సంపూర్ణము.

శ్రీరస్తు.

శ్రీవేణుగోపాలస్సహాయః

పంచమాంబగు నుత్తరపద్ధతి - ప్రారంభము.

అందు: దంత్రీవార్తా ప్రకరణము. ప్రథమము.

క. శ్రీమతొక్ష్వాకపురీ
ధామశ్రీవేణుగోప దైవగృహాపురో
భూమినిహితధ్వజోద్ధో
ద్ధామయశోభరణనాగ ధాత్రీరమణా. 1

వ. అవధరింపుము. 2

ఉ. ప్రోలుసృజించునాడచట గ్రుచ్చిననిస్తుల వాస్తుసూత్రముల్
బోలితుదిన్ శుభార్థముగఁబూన్చిన తోరణమై ఖరీఁగనం
జాలినభంబుగోల్వ విధిసాచిన మానగుణంబునా నుద
క్ప్రాళిఁజెలంగుఁగంబములపై నొకలోహపుతీఁగ సోగమై. 3

మ. అమరుల్గాములుమన్దపోగరిమ నుద్యద్దూరవార్తాగ్రహా
రుమహత్త్వంబునుఁగాంచిరబ్రముగ సూరోపీనులాప్రోలనో
లిమహాచిత్రమ గాఘటించిరది టెల్లెగ్రాఫునాదాన ని
క్కముగా గారపుదీవివార్తల నెఱుంగన్వచ్చు నేకత్రుటిన్. 4

క. ద్వీపాంతరములఁగలదొర
లాపురిఁగలదొరలు నెదుటనట్లఖిలము స
ల్లాపింతురంతరస్థ
వ్యాపకతంత్రియను ప్రాడ్వివాకి గలుగుటన్. 5

శా. హస్తాహస్తిఁ జేర్ప దూరపురవార్తార్థంబు లంతంతటఁ
బ్రస్తారంబుగనిల్పు జాంఘికులశేవన్ బోల్పగుం దత్సువృ

[illegible]కేసరిలోహరజ్జువున కాధారంబదౌ సర్వతో
న్యస్తప్రోన్నతదండకాండ సముదాయశ్రేణియం దెన్నఁగన్. 6

ఉ. ద్రావకలబ్ధశక్తికిని దానలమైతగ నిఁదునందు వా
ర్తావివిధార్థవైఖరులు వ్రాయు తదద్భుత లోహతంత్రి శ్రే
యోవిధి నింగిలీష్దొరలకోలి లిఖింపశుభంబుదైవ మెం
తోవడిఁబూనునయ్యుభయతోముఖలేఖినినాఁగనందగున్. 7

గీ. ఇంగిలీషులుపూన్చు నహీన యంత్ర
మహిమచే సర్వజనుల కిమ్మహిసుదూర
బంధుసందేశ సపదిలాభంబుగలిగెఁ
బ్రభుసమాడంబరము ప్రజార్థంబుగాదె. 8

ధూమశకట ప్రకరణము. ద్వితీయము.

చ. నగరికుదీచివార్ధికెలనన్గన రాయపురంబుమోరిల నిం
పుగ పొగబండ్లొనర్చుటకు బూన్చినశాలలు కొల్లునింత్తు ము
జ్జగములలేని యంత్రచయసంపదలుం పనిముట్లువస్తువుల్
మిగులనెసంగుజూపరకమేయతరాద్భుతమావహింపుమన్. 1

ఉ. వాగులవ్రంతలన్నడువ వంతెనలన్నవరించి పార్శ్వపుం
భాగములందుమించ నలవ్రలచియించియుఁ గ్రిందదారు సం
యోగముమీదనాయసమయోజ్జ్వలపట్టములూన్చికూర్చఁగా
బాగగు రైలురోడ్డుగనువారికి విస్మయమున్ ఘటింపదే. 2

గీ. అచటనొక్కమహాద్భుతంబె నవింత
వంతెనదనర్చుదానిపై సంతతంబు
ప్రజనడచుఁగ్రిందితూములరైలుబండ్లు
పఱచునదిచూడ నద్భుతావహముగాదె. 3

చ. ప్రణుతచతూరథాంగములపై పటుమంటపకూటమందుఁ జ
య్యన నుపధానపూర్ణ శయనాసనదర్పణకాద్యదీప యం
త్ర నికరముల్ నెలంగ నతిరమ్య విచిత్రితహర్మ్య లీలచే
గొనుఁ బురిరైలుబండ్లుగనుఁగొన్నను గన్నులపండువౌఁగదా. 4

సీ. ఘుమఘుమటాకరినఘుర్ఘురఘోర [illegible]
నిర్ఘోషఘోషముల్ నింగిముట్ట
లతముఖోత్తంభితోద్దామధూమస్తంభ
రంధ్రనిర్యద్ధూమ రాజగ్రిల
క్రమపరిక్రమదవక్రక్రాంతదిక్చక్ర
చక్రచంక్రమణముల్ చౌకళింప
దుర్గతజితానిలతార్క్ష్య దుర్నిరీక్ష్యాచింత్య
చిత్రాతివేగ మచ్చెరువుసేయ

గీ. ధూ[illegible]ర్ణవేగ
దుర్నివారంబులైపరుగ నిర్నిరోధ
వాగ్నికాంబువిమాలికా వనిలమాడ్కి-
నుభయసంధ్యలనగరికి నుత్తరమున. 5

చ. అమరులుమున్ను దివ్యమహిమాతిశయంబునఁగన్న దేవయా
నములు దివిన్మనోరయముఁ జనుఁ గామచరంబులంచు విం
టిమి యిపుడింగులీషులు పటిష్ఠతఁజేసిన రైలుబండ్లనే
గుమహిమనోజవంబునుజగుర్కొనఁగాఁబురిఁ దద్భుతంబుగాన్.

మ. ఉరుయంత్రోగ్రజ్వలమైనధూమశకటంబొక్కండుముందూన్పన
త్వరమైవెన్కఁదగుల్చు భూరిశకటవ్రాతంబులన్వారిదో

త్కరమున్నిర్భరమానసంబుస్త్రీయు నాక్షణము మునుంబస్సుఁ గ్రి
మ్మరఁజేరుంబురిషష్టి యోజనమునౌ మార్గంబు రానాటికిన్ 7

వ. మఱియుఁ దత్పురప్రకాండంబు భూమండల స్వర్గంబగుట జందుండువారల కనుభావ్యంబుగ భవ్యంబులగు నవ్యతర దివ్యయానంబులఁ జేయుంబూనుచుండ బుధంగొంచను శిల్పశాస్త్రమనీషులగు నింగిలీషులు చిత్రమయంబగు మయమాయను మేలుంచి శంబరాలంబనంబగు శాంబరి విడంబించియుఁ గడంగి యతివిచిత్రంబుగ యంత్రంబులు తంత్రంబులు మరలు నరలు గీళ్ళనుసాళ్ళనుం గిలకలుంబలకలుం గీలుకొల్పి యనల్పశిల్పకల్పనాకల్పంబాకల్పంబు నెలయ ధూమయంత్రశకటంబులును రుచిరతరయానశకటంబులుం గల్పింప నయ్యైకైక యంత్రశకటంబునకు వెనుక ననేకయాన శకటపరంపర మాలికాకారంబుగఁ గెంకెలిడి తన్ముఖస్థిత యంత్రశకటాంతరాళంబున దహరకుహరంబు శోడం దగవాను దహనకుహరంబులోన శిలామయంబులగు నెక్కసంపు దక్కసి బొగ్గులగ్గలంబుగనునిచి పెనిచి యనలంబునదికొల్పి మరకాండ్రొక్కకుండక్కడనిల్చి మఱిమఱిమరదిప్పఁ దెప్పరంబుగ లోనియంత్రచక్రంబులు కులాలచక్రంబుల క్రియనవక్రవేగంబున గిఱగిఱందిరుగఁ గెరలిగిఱిగొనుచుఁ గరమడరు కరువలిందవులుకొని రవులుకొనం జగీచిగుల నెగయుచుం బుగబుగనబుగులుకొని తదగ్నియంత్రోపరిస్తలోత్తంభితోత్తాన ధూమస్తంభనాళరధ్రంబున నుద్దామధూమస్తోమరేఖావలయంబులు వెడలిలయకాలవిలయ ధూమకేతుభ్రమంబాపాదించుచు నభ్రంకషంబులై నెగయుఁదాదృగ్విధయంత్రదహనంబుబహుల హేతిచ్ఛటాజటిలంబుగ భగ్గుభగ్గు

ంబు త్రొక్కి బిట్టెగఁదట్టి దట్టంపుమంటలు బెట్టిదంబుగ నెట్టుకొనంబ
న్నయాచుట్టునుం దొట్టిలోనంబట్టిన నెగఁదొట్టు నుదకపూరంబు
గ్రాగి తెకతెకనుడికి మసలి వెసరులపసంగసరెత్తి దిగువాఱమును
నుకొను నావిరివావిరింగావిరికొని తీవరంబుగ వానికి న్వెన్కనూ
రొగ్గలిపిన కుబ్జయంత్రిస్తంభనాళద్వారబులంబోషఁ దదుద్దావద
హనదాహాతిరేక సంతప్తసలిలసంక్షోభ సహకృతధూమోద్గమన
నభస్సభనవమహాబలరయవశంబున సుప్తోద్ధితంబుచందంబున జడం
బయ్యుఁజేతనంబు పగిది మెల్లననాదించుచుంగదలి బొదలి నీల్గి
నిక్కి సాగి జరిగి క్రమవిజృంభితంబైన గరసౌధగారుత్మతగత్న
ప్రభా ప్రతిఫలనంబునకుజడిసి కడలి వెడలి వదనంబున విషానలా
ర్చులు పేర్చిమిగులనూర్చుచు బుసకొట్టుచుంబఱచు మహోద్భుత
భుజంగంబు భంగిఁ సేతుసురంగంబులునూఱి వెడలుచు బడబాన
లస్ఫులింగంబులమునుకొని ఘూర్ణిల్లుచుఁ బశ్చిమాకూపారంబుఁ
జేరంబాఱుపూర్వసాగరా భంగసముత్తుంగతరంగి భంగికా పరంప
రవనువున నిమ్నోన్నతాభోగభాగవిభాగంబులెఱుంగనీక పుడమిం
బరువుచు జలధిజలంబులు మిగులఁ గ్రోలితత్సలిలాతిభారంబున
నెగయుంజాలక నేలపరువుగఁబరువెత్తు విస్ఫుల్లతావలయితఘనన
స్ఫీతంబులగుజీమూతంబుల భాతినతిగభీరమానురంబుగ గర్జిల్లుచు
నూర్జితంబుగ బవనజవంబునవానాఁటికిఁ ద్రింశద్యోజనాయామం
బుపఱవిమెడనెడనిలుప నిలుచుచుమరల మరదిప్పఁదత్క్రమంబు
నగ్రిమ్మఱ నాపురంబుఁ జేరుచుండుముఱియును. 8

సీ. శైలుకోష్ఠులచేలఁగం బాలమీఁద
జిత్రవర్ణప్రదీపము ల్చెలువుగాంచు

నగ్నితనచిత్రభాను విఖ్యాతి వెలయ
బహులరూపాకృతులు పూని పరగెననఁగ. 9

సీ. రైలురోడ్డునందు రహినందునఁ డుఁ గం
బములకొనల వ్రేలు ఫలకయుగము
రైలుబంఢ్లుగదల వ్రేలుచునిగఁజూఱు
వెసదదాగమైక పిశునమగుచు. 10

వైద్యశాలాప్రకరణము-తృతీయము.

సీ. ఆపురికి నుత్తరమున వప్రాంతికమున
సకలలోకహితార్థమా జాతిదొరలు
ప్రీతినిలుపఁగ నొక్క యాస్పిటలు వెలయు
బహువిధామయపీడిత ప్రాప్యమగుచు. 1

ఉత్తరశాఖానగరప్రకరణము-చతుర్థము.

సీ. చెలఁగుఁచాకలపేట సంజీవరాయ
పేటయును గత్తివాక కాలేటిపేట
మొరణపురి తిరువట్టూరు మఱియు రాయ
పురము నలరింగియార్పేట పురికుదీచి. 1

కాత్యాయనీప్రకరణము పంచమము.

వ. మఱియు నత్యంత సుకృత కృత్య నిరన్య యసత్య ప్ర
త్యయంబులై నిత్యాంక నివాసస్తుత్యంబులు నవ్యాత్యయానురూప
రూపాభిజాత్య సాహిత్యంబులు నగుట నాపీటికి నపత్యంబుల
మాడ్కిఁ జూడ్కికి న్వేడ్కఁ బొటించుచుం దీటుకొని గాటంపు
నీటుల నాటుకొను నానాపుష్పంబులలోన న్మేటియగు కాలేటి
పేటలోఁ గారుణ్యంబునఁ గాణపంగ్వంథాది జనలోకంబులకు

గాంక్షితార్థంబులఁ గటాక్షింపఁ గామనీయక సులభవిలోకనీ
యు కమనీయాకారంబు గైకొని కాంచనప్రాసాదంబునఁ గాఁపున్న
కాలకంఠప్రణయినియుఁ గామితార్థప్రదాయినియుఁ గాకందకీ
రగణోద్గీత స్వాపదాన ప్రపంచికయుఁ గాళిన్యాం కళాకాంతయు
ఁ గోలూకాపాలిప్రియయుఁ గాకోలభయసంహర్త్రియుఁ గాక
లికలాపినియుఁ గాకుస్వైరైకసాకూతయుఁ గాకత్రాసకృదస్మిత
యుఁ గాచగోళోజ్జ్వలాగారయుఁ గాంచీదామవిభూతియుఁ గాచ
స్వర్ణసమానాశయుఁ గాంచీపురనివాసినియుఁ గాంచనాచలశృంగస్థ
యుఁ గాబిదిత్యభిధోచితయుఁ గాఠవల్యాదికస్తుత్యయుఁ గాణపం
గ్వాదిపోషణియుఁ గాణాదప్రముఖాశేషశాస్త్ర పాండిత్యదాయిని
యుఁ గార్తికేయప్రజననియుఁ గార్తాంతికకృతాదరయుఁ గా
త్యాయనియుఁ గాతరాక్షియుఁ గాతరత్రాణతత్పరయుఁ గాంతా
కృతియుఁ గాంతిమతియుఁ గాంతారైకనివాసినియుఁ గాంతవా
క్రీడనాలోలస్వాంతయుఁ గాంతైకలంపటయుఁ గాదంబరీరసాస్వా
దయుఁ గాదివిద్యావినోదినియుఁ గాదిక్షావసానార్ణమాతృకా
మండలాత్మికయుఁ గాదంబమందగమనయుఁ గాదంబవనవాసిని
యుఁ గాదంబినీకమ్రకచయుఁ గాదర్యైకనివారణియుఁ గాదాచిత్క
ప్రవణోపాస్యయుఁ గాధివ్యాధిప్రమర్దనియుఁ గానీనిక పరిభాశారక
లితాపాంగవీక్షణియుఁ గానీనరిపులక్ష్మక్షణోత్సుకయుఁ గానన
ప్రియయుఁ గాపట్యరహితస్వాంతయుఁ గాపిశాయనలాలసయుఁ
గాపిలాదికళాభిజ్ఞయుఁ గాపాలికసుమగణమయుఁ గామేశ్వరప్రి
యాలాపయుఁ గామసంధుక్షణౌషధియుఁ గామలీలారసానందలో
లయుఁ గామకళాతిక్తయుఁ గామేశ్వరియుఁ గామ్యమానయుఁ

గామపాలసహోదరియుఁ గామందకాదినీతిజ్ఞయుఁ గామితార్థ
ప్రదాయనియుఁ గామికాద్యాగమాభిజ్ఞయుఁ గామిలాద్యపహారి
ణియుఁ గామనాకామనాతీతస్వభావయుఁ గామచారిణియుఁ గా
యికాద్యర్చనప్రీతయుఁ గాయశుద్ధ్యాదిసిద్ధిదయుఁ గారీర్త్యాదిము
ఫలప్రదయుఁ గారుణ్యవారిధియుఁ గారణాకారణాతీతయుఁ గార
బంధవిమోచనయుఁ గారండవాదికలిత కాసారైకవిహారిణియు
గారవల్ల్యాదిశాకైకరసికయుఁ గారికాస్తుతయుఁ గాలాంబుదసమ
భాసయుఁ గాలదూతభయంకరియుఁ గాలేయపంకదిగ్ధాంగియు
గాలకంధరకామినియుఁ గాలాగురుప్రధూపైకప్రియయుఁ గా
స్వరూపిణియుఁ గావేర్యాది నదీరూపయుఁ గాశీనగరవాసినియు
గాశజాధిష్ఠితస్వాంకయుఁ గాషాయాంబరధారిణియుఁ గాశ్శ్వాస
దిహారిణియుఁ గాసరాసురమర్దనియుఁ గాహళీకమనీయోరుఘ
ఘయుఁ గవిరాజితయుఁ గాళరాత్ర్యాదిసహితయుఁ గాళియాప
హితానుజయుఁ గా [illegible]జల[illegible]కేళికయుఁ గాళికాహ్వయయు
గాంక్షితార్థప్రదాయినియునగు కాత్యాయనీమహాదేవిని గా
చినఁ గాలుష్యంబులు కాందిశీకంబులుగా నెమ శియుదు.

మ. అలరారుం బ్రతిశుక్రవాసర సపర్యారంభముం దాహిమా
చలకన్యామణిగేహసీమ నసకృత్సౌవస్తికస్వస్తియున్
లలితానామసహస్రపూజ జని తోల్లాసంబు దీపోత్కరం
బులుతౌర్యత్రికముల్ ప్రజాకలకలంబుల్ దుందుభిధ్వానముల్

మ. భృగువారోత్సవదర్శనోత్సుకతనారీపూరుషుల్మల్లికా
ప్రగుదంచత్కచహారులై నడతురోజం దత్పురద్వార్గమా

దిగనాలోని వెలముష్టినట్టముగఁ దద్దేవికృపావృష్టి దె
ల్పఁగనోపు నాదపీలికావళులిలిభ్రహ్మాండభాగన్. 3

వీటిపమానములెన్న నతివేగచలచ్ఛకటచ్ఛటాసురా
హాటకశైలచాప ధనురంగనఁగ న్గొనవచ్చు యోగినీ
కోటిరథంబులట్టులరుగున్ వసఁ జాకలిపేటతండియా
శ్రేటలవీధులందు నిబిరీసములై భృగువాసరంబులన్. 4

శుంభనిశుంభశౌర్యా
లంకారముగాంచి నిష్కళంకద్యుతినా
శాంకరి శశాంకశేఖరి
యంకురిత కృపారసాంకురాకృతిఁబొల్చున్. 5

అనఘ సౌభాగ్యమారోగ్య మాత్మభవుల
నభిలషించి వధూలోకమలమికొలువ
నమ్మహాదేవి భవనమింపారునెపుడు
వరవిభూమయు మహశుక్రవాసరముల. 6

త్యాగరాయప్రకరణము—షష్ఠము.

ఎ. తిరువత్తూరునఁ ద్యాగరాజపురజిద్దేవాలయంబొప్పు గో
కరశైలంబయి కూటకంధరతటాకారంబు ప్రాకారగో
పుర శాలాగృహమంటపంబులు గనంబొల్పారుకోనేరు భా
స్వరవాహాంస పంకజాకరమునై భాసిల్లుభావింపఁగన్. 1

భక్తజనులకు వాంఛితవరములొసఁగి
పెక్కుకృతులంది సత్కీర్తిఁబేరుగాంచు
త్యాగరాయాఖ్యదేవుడం దధివసించు
నలవిమే తిరువట్టూరు చెలువుపొగడ. 2

పంచచామరము.

ఋజుప్రదిష్ఠ సత్కరప్రహృష్ట సప్రజోల్ల స
త్ప్రజావ్రజోజ్జ్వలద్వసంతవాడ రాజ్యధూర్వహా
ధ్వజస్ఫుర ద్గజా శ్వపూర్ణ ధాటికారి దుస్సహా
భుజాభుజంగ రాజభోగ భోగ భూసుఖావహా.

గద్యము.

ఇది శ్రీమన్మాల్యశైల నృసింహప్రసాద సమాసాదితసకలశాస్త్ర సంవిదుపస్కృత సంస్కృతాంధ్ర సాహితీపురస్కృత సరససార స్వత చతురవాగ్ధోరణి మతుకుమల్లి కులమతల్లి కాబ్జవల్లికా వియన్మణి కనకాద్రిశాస్త్రి బుధగ్రామణి తనూభవాగ్రణి నృసింహ విద్వన్మణిప్రణీతంబగు చెన్నపురీవిలాసంబను ప్రబంధంబునందుఁ బంచమంబగు నుత్తరపస్థితి సంపూర్ణము.

శ్రీరస్తు.

శ్రీవేణుగోపాలస్సహాయః

షష్ఠమంబగు నంతరాశిపద్ధతి ప్రారంభము

అందుముద్రాక్షరశాలాప్రకరణము. ప్రథమము.

క. శ్రీమద్వసంతవాడ
గ్రామస్థిత వేంకటేశ్వరఖ్యాతహరి
స్థేమపటుభక్తినిర్మిత
భూమశిలాధామనాగ భూపలలామా.

వ. అవధరింపుము. 2

పురిముద్రాక్షరశాలికానికరమొప్పన్ యంత్ర సంకీలితా
క్షరభాస్వద్వసుకోశ సంతతికళాకాంతుల్పరీక్షింపనా
దరమొప్ప న్విబుధాధినాథులు నితాంతప్రౌఢిరక్షింపఁగా
నరుదారన్మహిభారతీమహిత భాండాగార సంభావనన్. 3

విద్యానిలయమనాది విద్యానిలయము
కళానిధి జ్యోతిష్కళానిధియును
శారదానిలయంబు జ్ఞానసూర్యోదయం
బునలసూర్యాలోకమును సరస్వ
తీనిలయంబు నాదిసరస్వతీనిల
యంబు వివేక రత్నాకరంబు
ననవివేకాదర్శ మనవరతమానవ
రంగిణియు ననంగ రమణఁజెందు
నందుహిందూప్రశస్తము ముద్రాక్షరాల
యముల శేషమసీషి జనాభినంద్య
మానవిభవాన్వితంబులై మాననీయ
శారదాటంకశాలికా చారురేఖ. 4

జనులెన్నం దినవర్తమానియును బోర్డ్సంట్జార్జి గేజెట్కు-రిగిం
టనమిష్నెరియునాఁగ మెచ్చనగు నచ్చాఫీసులాయింగిలీ
షుస్పృపస్య స్తములప్పరేందిరతనుం జూడంగ నేతెంచుమా
తృనికాయంబునకూన్చునావసథభూరిశ్రీదనర్చుంబురిన్ 5
ఆముద్రాక్షరశాలలందు మహితంబౌతండియూర్పేట స
ద్గ్రామంబాది సరస్వతీనిలయ ముద్రావర్ణసద్మంబునా

యాము శ్రీవిలసిల్లుఁ దత్పురిఁ దదధ్యక్షుండు వావిళ్ళ స
ద్రామస్వామివిపశ్చిదగ్రణి ప్రసిద్ధప్రఖ్యగాంచుర్ధరన్. 6

శా. శ్రీమత్పావన బొమ్మదేవరకుల క్షీరాబ్ధిరాకాసుధా
ధామ శ్రీయగునాగభూపతి జగత్ప్రఖ్యాతిగాఁ బీట నా
రామస్వామిమనీషిచే నిఖిలసద్గ్రంథాళి ముద్రింప లో
కామోదంబగునట్లొనర్చె ధనసహాయ్యంబువాటించుచున్. 7

హూణదేవాలయ ప్రకరణము-ద్వితీయము.

క. అభ్రంలిహశిఖరములు వి
శుభ్రసుధాలేపవిభవ సుభగములు మహా
విభ్రమములు పాదురులయ
దభ్రములగుగుడులు పర్వతభ్రమదంబుల్. 1

చ. గములయియాదివారముల గాఢపుభక్తిమదిం దలిర్పఁగాఁ
బ్రమదలతోడఁగూడి నిజభావముల న్సకలేశ్వరు న్విభున్
శమదమయుక్తిధ్యానములు సల్పుదురెప్పుడు నన్యకార్య వి
భ్రమరహితాంతరంగులు పరంగులు పాదిరిగుళ్ళ నప్పురిన్ 2

ఫోటోగ్రాఫీప్రకరణము-తృతీయము.

శా. ఛాయాగ్రాహిణియాంజనేయుని తనుచ్ఛాయన్వడిన్నిల్పి తా
డాయందీసెననంగవింటిమది చూడన్యంత్రపెట్టెన్ ఘన
ప్రాయాదర్శములందునీడలఁ బొటోగ్రాఫీకి యన్నిల్వఁగా
జేయంజాలిరి యింగిలీషులు పురిం జిత్రాతిచిత్రంబుగన్. 1

చ. నలువరొమొనర్చు సృగన మువినశ్వరమంతకుమున్నెయాశునా
శులు ప్రతిబింబమై ఖరులఁజూడఁగఁదాదృశబింబలీలల

న్నిలిపిరిహూఖులద్దముల నిత్యముగా ధృతినట్టిశక్తిపెం
పలరఁగ బొమ్మదేవరవరాన్వయ నాగవిభుండుచేకొనెన్. 2

ఇలెక్ట్రొగెల్వానిక్కమర్ణప్రకరణము చతుర్థము

శ్రీమమీయన్నకలప్రజాంగకముల న్సంధిల్లువాయువ్యథ
శ్శమియింపంగజగద్ధితార్థముప్రశస్తప్రోత్సయూరోపులో
ట్లుమహాయత్నమునవ్రచించిరియిలెక్ట్రోపేటునవిద్యన
క్రమతన్నేర్చిజగజ్జనోపకరణేచ్ఛన్నాగభూ[illegible]. 1

వ. మఱియు నాయిలెక్ట్రో[illegible]ప్రకరణమునను [illegible]ద్యవిద్యను
[illegible]త్యకంబగు నొక్క యంత్రపేటియు నందు ద్రావకప్రపూర్ణం
[illegible]లగు కాచపాత్రములు రెండును వానిలో [illegible]స్తంభ యంత్రో
తంబగు తంత్రీద్వితయంబును గలిగి [illegible]ప్రకారంబు

ద్రావకన్యస్తతంతులఁ గ్రమము నొం
జరుగునాకృష్టిశక్తి యుత్సర్గశక్తి
యొకటఁబట్టినరభస మించుకయు లేదు
నుభ్రయముగ్రహింపఁ బరగునత్యల్పణముగ. 3

కాయములోనిప్రాణము పెకల్చుమహాలయకాలకాల[illegible]
లాయసకాలపాశమున కచ్చుపునెచ్చెలిసర్వదేహభృ
త్కాయనికాయమందుఁ గలధాతులుపీల్చెడిమారి[illegible]
బాయనితోడునీడయగు భాఁపు[illegible]శక్యమే. 4

కందురీఁగల వాకకోటిగఱచినట్లు
కూడివెయిమండ్రగబ్బలు [illegible]నట్లు
దాకమోచేతికిని దెబ్బ తాకినట్లు
తల్లడిలుప్రాణములుతంత్రిఁ దాఁకనంత. 5

గీ. తేలుకుట్టిన వెత కొంత దేహమంద
జనుల బెదరించు కై వడి ఝూంకరించు
తంత్రినంటినమాత్రఁ జిత్రింబుగాఁగ
జలజలన దేహమం దెల్ల జలదరించు. 6

గీ. ఎక్కుడగువింటిచేదూపె యేకినట్లు
గులగులనరక్తమాంసములు క్కుదురుగదల
బల్లటిలుఁబ్రాణములు మేనుజల్లురనఁగఁ
దీఁగెవోయి కరదవ్వయిలాఁ గుసపుసు. 7

పెద్దినాయునిపేటవీథిప్రకరణము పంచమము

వ. మఱియు నాపెద్దినాయనిపేటలోనం దద్దయునిద్దంపు పద్దుల నొద్దికగొను తిరివవంబునకు నుద్దియగు నాపెద్దవీథియు సెంబడప ళ్ళారిగుడి వీథియుఁ దండులాది ద్రవ్యంబులునినుము మొదలగు లోహంబులు మందులును గ్రంథద్రవ్యంబులునమ్ము నంగడులు నుస్కాందస్వామియును వేలుపుమందిరంబును నతిసుందరంబులగు ఘూర్జరాపణబృందంబులు నమందాశేషవిపణికాసందోహంబు లునుంగలిగి చెన్నొందు పెద్దయంగడివీథియుంబ్రవిసారిత నానావి ధవివిధవిచిత్ర చేలానీకలోచనా సేచనకంబగు కోశలవీథియుం బెర ట్టుకందంపిళ్లారిగుడికి నెలవగు నయ్యంపిళ్ళవీథియు నరుణాచలేశ్వ రాల యోపహింవితంబగు విరిశాండిసుబ్బిసెట్టివీథియు నేకామేశ్వరోన్న మ్రికమ్రిభాస్వరకార్తస్వర స్తంభ రేఖావికస్వరప్రభారు చిర సౌధరాజంబునకును నడిపట్టాపిళ్ళారిగుడికిని బట్టగుగుజరాతీ వీథియు నేకపార్శ్వ భవనభాసురంబగు నొత్తవాడవీథియు నీలిపా న్నపిళ్ళవీథియు నాభీరజనవల్లభంబగు వల్లభఁ దొడ్డివీథియునున్ని

...విభవభద్రంబగు వీరభద్రభవనంబును జెంగామ్మ...యుంజి
యంగడియుంబ్రిస్లాటిగుడియునుగల్గి పెంపొందు గోవిందప్పనా
యనివీధియు వినూత్నరత్నకాంతిచ్ఛటామంజులా మూల్యనానా
నాభరణసువర్ణము దిక్రాప్రాజ్యంబగు వాణిజ్యంబుచేఁబూ
ర్ణంబగు మందవెళివీధియు బాగ్రీష్టూరెస్వీధియుఁ బాలిషీవెంక
టాచలయ్య వారి వీధియు వరదాముత్తి యప్పనివీధియు నరుణా
ప్రవీధియుయు గాంతమ్మగుడివీధియు మన్నడివీధియు మొదలగు
నులంబ్రసిద్ధిఁ బొందియుండుచుండుఁ బెద్దవీధియందు. 1

సప్తకూపపరికరణము షష్ఠము

1. పురివప్రావృతకూపసప్తకజలంబు ల్దష్టటీ యుంత్రసం
సరణోన్నతములై దరోదర నివిష్టస్ఫారనాళావళీ
సరణిన్గోపలికోటఁ జేర నటసోజర్ఝరీద్వారల్ద్రద్భటో
త్కరముల్ద్రాప్రమరందునందుజలయంత్రస్తంభరంధ్రంబులన్. 1
2. లలినలయేసు బావులజలంబు లితాంతరలీననాళికా
వలిమిళితంబులై నడచి వారిధితీరమునందునొక్కయు
జ్జ్వలజలయంత్రికుండినిలువ స్వహాలుమూకయిమూపులతో సరం
గులుగొని యోడలంగుజలకుండలునింతురునిచ్చనిచ్చలున్. 2

పుష్పకూపపరికరణము సప్తమము

1. ఏడుబావులదొడ్డికినిరజు దెసను
బూలబావులు నామూఁడుపొలపుగాంచు
వీటఁగలసకల ప్రజాకోటికెల్ల
నాజలంబులె పానయోగ్యములువలఁప. 1

మ. పసుపున్నానియు నిగ్గులంగములపైఁ బైఁబర్వతాంబూలపుం
బసపుక్కెక్కునిక్కవన్నెగల వల్వల్గట్టిపూదండలిం
పెసఁగంగొప్పులఁజంకబిందె చనుదోయిన్రాయఁదత్కూపవా
రిసతుల్దెత్తురుగుంపులై నగరి దాడింజూడ్కులున్వేడ్కగాన్. 2

శా. ఆకూపంబులబుట్టురేయుఁ బగలత్యాశ్చర్యసంమర్దమో
హాకాకన్పట్టునువేయుచేఁదమఱితీయుం జేఁదయున్మన్నము
స్వీకంజేఁడఁగఁబోవువారుమఱియున్నే ముందునేముందటం
చాకారించెడివార లైజలము తీయన్సందడుల్సేయగన్

చ. పౌలుపుగఁబుష్పకూపజలపూర్ణఘటంబులు దొంతిగాశిరఁ
బులధరియించియయ్యరవబోటులు వీటనుమేటివీటుకు
ల్కులనరుదెంతురాత్మజితకుంభసమున్నతి కోర్వకాగ్రహా
చ్ఛలసముఁగాంచుభంగిబిగి చన్గవపయ్యదమీఱినిక్కఁగాన్. 4

జంబూరాతోఁటప్రకరణము-అష్టమము.

క. జంబూరాజియుతంబగు
జంబూరాతోటలోఁ బసఁబరంగులునో
జంబూరాయిడిఁబురిరా
జంబూరాడఁగసిల్పు సఖులనఁగదరే. 1

టంకశాలాప్రకరణము-నవమము.

ఉ. ఆపురిటంకశాలవరణాగ్రవిటంకవిశంకటాభిత
స్థాపితకాచశంకాభయదంబుకతోరకవాటదు
ష్ప్రాపమనేకహుణాభటవర్గబహుప్రతిహారిగుప్తమా
లోపలనొప్పయంత్రగృహాలోహగృహాయుధకూటకోశముల్

క. ఆటంకశాలనెప్పుడు ని ౧
రాటంకతనొప్పరొప్యహాటకతామ్ర
శ్రీటంకపరిష్కారైకమ
హాటంకోటంకటాంక్రియాఘోషంబుల్. 2

చ. ఒదవగఁ ద్రుప్పబెట్టు చిలుమూనిన ప్రాఁచిధనంబుగల్గుతో
మ్మిదినిధులొప్పనాధనదుమేటి గృహంబదియెంతతత్పరిక్ష
పదపడఁ డంకశాలలవపారవినూతనపుంజితాన్వహా
భ్యుదితసువర్ణతామ్రరజతోద్యదనేకసుముద్రికానిధుల్. ౩

గీ. బీరపువ్వులఁ బోలుదీనారసమితి
రిక్కరేనొబ్బలురొప్యముద్రికలగములు
కర్ణికారాభతామ్రటంకవ్రజములు
రాసులైటంకశాలలరమణఁగాంచు. 4

మ. అతిదీర్ఘంబతిపీవరంబునిబిడంబభ్రంలిహాగ్రోద్ధతే
తతధూమంబుచిత్రమైయనలయంత్రస్తంభనాళంతరై
భృతిరక్తైకనినిద్రవాస్తుపురుషాపీతాననోత్తంభితా
ద్భుతవృత్తాయతధూమవర్తియననొప్పున్ డంకశాలాస్థలిన్. 5

ఘూర్జరవీధిప్రకరణము-దశమము.

మ. గుజరాతీలునుబొందిలీలునుసనే కల్మారువాడీలుబే
రజపుంబేరపునేర్పులేర్పడసకర్షుబ్దైవ్యసనానామణి
వ్రజభూషత్క్రియవిక్రయంబులనొనర్పంబొల్పగునస్సైధరా
జింజెలంగుంగుజరాతివీధిధనలక్ష్మినిత్యసంవాసమై. 1

చ. అనువుగ గుబ్బచన్నుగవసంచులు మూయఁగ పట్టుకంచెలల్
తనరఁగదాల్చి వేణులు నిరంబతటంబుల ద్రేలసావకుం

రనలయి సౌధమండలవిటంకములంగనన్నైరి ఘూర్జరాం
గనలు విమానగానిమిష కాంతలు నాగుజరాతివీధిలోన్. 2

మందవెళివీధీ ప్రకరణము. ఏకాదశము.

చ. పనిగొని కుంకుమములనిడఁ బ్రాంతపమున్నలమే మటంచు పె
న్ధనులధనంబు పెంపుగని నవ్యతమించఁగ బేరమూన్ప నా
ధనపతి పెక్కురూపములుదాల్చెను నాఁగనశిగ్గనాళి మే
ల్వినుతివహించు మందవెళివీధిని రత్నము యూపణంబులన్. 1

ఉ. ఆపుటభేదనంబునకుఁ నాభరణస్ఫురణంబుపూన్చు ర
త్నాపణరాజిలబ్ధపణయత్న వినూత్నచిరత్నరత్నపా
ళీపటురాసులుల్బణపు నీలఁదనర్చును వారిరాశి యా
త్మోపగరత్నలక్ష్మిపురిమొద్దను దాఁపఁగనుంచెనోయనన్. 2

చ. విరివిఁదనర్చుమందవెళి వీధిసరాబులునాపణంబులం
బరచుననర్ఘ్యరత్న రుచిభాస్వరభూషణపుంజముల్మనో
హరనగరీ గృహేందిరలకర్థి పృథగ్గతిరత్నగర్భ భా
సురిముల నేడువారముల సొమ్ములనీనెను నా సిరుల్గనన్. 3

సుగంధద్రవ్యపణ్యవీధీ ప్రకరణము. ద్వాదశము.

గీ. దీర్ఘతదగణ్యపణ్యవీధీ ప్రసృమర
సంకుమదకుంకుమాగురు చంద్రనామ
మృగమదామోదమువహించి మెలఁగుకతన
ననిలునకుగంధవహాత యన్వర్థమయ్యె. 1

పెద్దయంగడివీధీ ప్రకరణము. త్రయోదశము.

మ. పుడమిన్వేడ్కలుచూడఁగోరినమొడం బొల్పారునాపెద్ద యం
గడివీధిం దగఁగన్గొనన్వలయు లోకఖ్యాతమవ్వీథి యే

పారశాలా ప్రకరణము-చతుర్వింశము.

శా. మేలౌప్పన్నగుసప్పారంబుననునా శ్మేక స్కూలునయ్యాండ్రిసన్
స్కూలుంబోల్పగు పచ్చయప్పవిభునాస్కూలున్విచారింపహై
స్కూలున్లోనగు స్కూలులప్పరిసిరుల్గుల్కుంబరద్బాలకో
స్మిలత్కంఠఘుళంఘుళ ల్వెలయవాణీ నాట్యరంగాకృతిక 1

ఉ. పలకలుపుస్తకంబులును బాణిసరోజములన్ధరించిప
ఝ్కలుగొనిదారుపాళిపయిగూర్చునివ్రాయుచు బాడుచున్నము
జ్జ్వలతరవేషము ల్వెలయబాలురు తత్పురిబారశాలలం
చలరుదురంగభాస్వరు బిరాశుర దైవతపఙ్క్తులోయనక 2

. హిందువులునుపఁగ నాపుర
మందలరుసమందని ఛ్రిమాస్పందములై
హిందూవిద్యానిలయము
ముందగుపటు పాఠకూటములనేకంబుల్ 3

{ హాసు ప్రకరణము-అ ... }
{ వాణిజ్యశాలా ప్రకరణము-పంచవింశము. }

ఉ అలమూర్బ త్నిటుహాసుబెన్నిమాపుసాప్పారక లయన్హాసునా
బలుహాసుల్మతిపాపులు న్వెలయుదీప్తశ్రీలనేతత్పురి
నల్గిత ద్వీపవిచిత్రవస్తుకలసన్నారాశిపుత్ప్రికవ
త్సలతింపద్మముగూర్చు శైశవకళాంచత్కేళిసద్మాకృతిక 1

చ. వివిధ విచిత్ర వస్తుచయవిభ్రమమెన్నఁగ నేలగాచగో
ళవిసర వైభవంబులు ధగద్ధగదుజ్జ్వలదర్పణోపల
క్ష్యవిపుల భూమికోన్నతులు సమ్మతశిల్పయుతోప్పుహాసులు
ద్రవిడగిరన్ దిగీశపురదర్శన కౌతుకముల్లభింపవే. 2

శా. నానానర్ఘ్యమనోజ్ఞవస్తువుల కేదారంబుగాఁ జూపరం
గీ నేత్రిల్లను దెంచి తన్నగరనిష్ఠస్తంభుతాపాపుల
న్మానాతీత విశాలదర్పణగతామ్రాదాంగుళైహాల్తుర
క్షీణక్షీరసరస్వదూర్మి చలదత్సిక్తాప్సరఃపత్రికోత్రియన్ 3

క. హిందువులు నిల్పుషాపులు
నందలరున్ హూణులును చుహాసులకు ననుం
గుందమ్ముల హాసులునన
నిందితసంపదలచే ననేకములరయన్ 4

దశావతార ప్రకరణము-షడ్వింశము.

శా. పాథోరాశిపయః ప్రపూ ... భూప్రస్మధోసృష్టిసం
బాధోద్రేకబహిర్గతాత్మజపరస్థా యుద్వేగించాండకే
ళీధీదాయిమహాగ్రభూతత్కృతిమురుద్గాఘస్యదాభ్రాటము
స్సాధత్స్మధరుడౌఘుషేంమత్రిమకృతిస్వామిష్టమండయ్యెమన్ 1

శా. అంభోమ్యన్మథనక్షుణ్గధసురదైత్యత్స్వోళితధ్యానసం
రంభాత్యంతవిభిన్ననిష్పతదురుబ్రహ్మాండసంఘోస్యత
స్తంభస్మంధమహీధ్రమూలఫలకాంచత్పృష్ఠనైష్ఠ్యని
ర్దంభుండౌకమలేశ్వరుంమకృతికిన్ సంతృప్తన్ బ్రోవుతన్ 2

ప్యద్దనుజేంద్రహృద్గళనిర్యద్రక్తసక్తాంతరు
పానలరోచిరుజ్వలబృహద్దంష్ట్రాంకురోగ్రద్విష
పరిక్షయదీపికాగ్రిపుహృత్కాలామివత్ క్ష్మాంజనో
యాదిమకోలభర్తృకృతిభర్తన్ బ్రీతిరక్షించుతన్. 3

స్తంబభిదార్భకేళిదళదాశాభిత్తిసంధిస్థిరీ
భూగ్రసరోజసంభవకరాగ్రక్షిప్త మృత్పిండలీ
నాద్ధూతసటాచ్ఛటాచటుల జంఝామారుతాభ్రాటదు
గ్రధుంధునృసింహమూర్తి కృతికర్తన్ బ్రేమ బోషించుతన్

మూర్ధ్వప్రహితాంఘ్రిఘట్టనచల ద్వేధోండరంధ్రస్రవ
ద్వార్ణావరణాంబుపూరమున ద్బ్రహ్మ ప్రదత్తార్ఘ్యవా
హిన్ రమ్యాఖ నిర్ఝరోపధియుకోరాశ్యాసి యుజ్జ్వగ
దంభవటుం డొసంగుపురుషార్థంబుల్ కృతిస్వామికిన్ 5

ఘోగ్రోరుపరశ్వధారణియుగాంచ ద్బాహుమంథోదితో
ద్బాపిమహాళిలావహలతచ్ఛాయాఘచ్ఛాగ కాజ్యధ్వరాం
ద్ధుదసంభృతావ భృధసత్కర్మాగ్ర భూదత్త కా
భార్గవరాముం డిశ్కృతిపతిన్ సత్ప్రేమబోషించుతన్. 6

ంచర్భవనస్థ శాంభవధనుస్సంక్షోభణస్వాంతసం
భర ధాగ్గ్వార్పితధనుర్జ్యా రోపజాన్యాంగనా
ంతభ్రమమైథిలీభ్రువ సపత్నియ్యద్యుదగ్రస్ఫురా
ండగురామదేవుడు కృతీశస్వాంతమంమంతన్. 7

క్షుణ్ణసమిద్ధరాము లసభిద్యత్కుంభిసంభద్ధ్రతో
క్తాఫలబీజజాత ఖతలాచత్కాయమానేద్ధ కీ

త్రిలతోద్యత్ఫలకోరక ప్రసవమాక్షిప్తభూత సూరోర్వీజు చం
ద్రలసద్యోర్ధువురహాబలుండుకృతికర్తఁ గూర్మిఁబాలించుతన్. 8

మ. స్వమహాబాహుమహీధరోన్మథిత సత్వస్ఫారకంసాది దు
ర్దమదర్పాబ్ధి సముద్ధితాసదృశవీర శ్రీచ్ఛల శ్రీయశో
హిమధామామలసత్కథామితసుధాప్లావైంపమౌనందనంద
నుడేతత్కృతి కన్యకాపతికి నిత్యంబుం బ్రసన్నుండగుఁ 9

మ. స్థిరతాడ్యస్వపురంధ్రి కానిభృతపాలి వ్రియ్యపర్మాభి
గుప్తరణప్రౌఢిమమజ్జయ త్రిపురదైత్యచ్ఛేద నాథాదిక
స్మరధిక్కారిత బోధశాస్త్రమయభాస్వచ్ఛస్త్రతేజోమనో
హరుడయ్యాదిమబౌద్ధుడీకృతిపుదీర్ఘాయుర్వ్యతులన్ బ్రోయుతన్ 10

మ. నిజబాహాఫణి జిహ్వకానిభచలన్నిస్త్రింశవిచ్ఛిన్నద్రి రా
హుజవాక్రాంతనిష్పృష్టదంతిభవపహ్న్యుద్యద్విధ్వాప్తుద్ధృతసు
ఘుటాలోగ్రతురష్క మస్తకనిరీక్షానైకభానుగ్రహా
ర్తజగత్కుక్కలికిన్ భజించెదకృతిప్రత్యూహముల్ మాన్పఁగ 11

ఉ. పండితకోటికిన్ మిగులపామరమండలికిన్ మనంబులం
పండువుసేయునట్టిమృదుపాకముగా విశదార్థకంబుగా
నుండగహర్షణావైభవము ప్పగ జేయునటంచు నాగభూ
మండలభర్తయానతిసమంబుగ నీకృతినేనొనర్చితిన్ 12

భుజంగప్రయాతము

గుహాన్యద్భుజాటోప గూఢాగుసిన్వృ
న్మహాప్రాజ్యసామ్రాజ్య మాన్యప్రతాప

ర్పడ నానావిధచిత్రవస్తుచయ పూర్ణశ్రీ లనేకంబులం
గములుండన్వెలయుం ద్వితీయజన లోకంబున్విడంబించుచున్.

గుజిరీవీధి పరికరణము. చతుర్దశము.

మ. గు[illegible] [illegible] గుంపుగుంపులు పరంగుల్పొందువుల్బద్దోర
ల్ప్రజవేడ్కంగన నెక్కుసారటులు తీవ్రంబోరయంబారగా
గుజిరీవేళఁబరిభ్రమించు జనవద్ఘోట్ప్రాణఘోరార్భటిన్
గజిబిజల్గొనియందునంగడుల లోకవ్రాతమత్యార్తిడఁగన్. 1

చ. పెళపెళలేఁగంజిబిగివింకుబుసంబులు మేనఁగప్పియుం
చులజగజంపు లిప్పగని చుట్టుదెసల్పరవం జనేల్పపై
నెలమినిజీరువార వెసనీతలుమోరితలుగాఁగఁ బాదచా
రలయి చరింతురచ్చటఁ బరంగిన రాంగులు [illegible]వేళలన్. 2

మ. మరుమల్లోలితఫుల్ల కాశవనసామ్యంబొప్పఁగా సాంద్రబం
ధురపౌరౌఘము సర్వతోముఖ సరత్కోలాహలోన్నిద్రమై
యరుదారంగఁ జరించునందు [illegible]ప్లనిందూదపో
త్సరదూర్మి స్ఫురదంబురాశిఁ బరిద్వింసత్స్థలి సంధ్యలన్. 3

ఉ. దొంగలభంగురదృష్టిమ దొంగిలదోడ్డలు నానపంగి వ్రే
ల్చెంగులముళ్ళు కత్తిరులఁజించి వడిన్మటుమాయసేయు నా
యంగములందుఘోలియిను లారసిదండన సేయుచుందు రి వా
రింగడు దానదొంగ [illegible]గా నొకపేరుదానికిన్. 4

చ. బడిబడిఁబిల్చి తియ్యనగుపల్కుల నమ్మిక పుట్టగా వెల
ల్గడు సుతులంటదెల్పి జనఁగాలిడబేరములందుఁ గూర్చుచుం
గడుసులనంబు హేళనము గానగుచుం జిరకట్టినెత్యాలం
గడులను మోసపుచ్చుదురు గారియ్యతతింబితలాటమేర్పడన్ 5

కోకలవీధిప్రకరణము-పంచదశము.

మ. అతిరమ్యంబగు చెన్నకేశవగృహంబా చెన్నమల్లీశ్వరా
యతనంబుం బటవీధిపీలకలశోదారాగ్రితంగూడి యా
దతశోభాఢ్య పురీవధూవృషుసుచద్వాద్వభ్ర [illegible] శో
భితమాతన్నికటస్థదీర్ఘికయునాభీవిభ్రమంబుంగనున్ 1

ముత్యాలపేటవీధీ ప్రకరణము. షోడశము.

వ. మఱియు నత్యంత వైచిత్ర్యస్తుత్యంబగు ముత్యాలపేటలో కాళికాభవన పాళికారుచిరంబును మల్లీశ్వర ప్రసాద మహితంబును దీర్ఘశిలాస్థగిత దీర్ఘికానర్ఘ జలార్ద్ర ప్రీణితాంతర్ఘసేశ్వరంబును నగు పెద్దవీధియు వివిధవిద్రుమమార్గుమికహార్మ్యసుభగంబగు పగడాలవీధియు కృష్ణునిగుడిసీమయు నట్టుపాళెమువీధియుఁ బీరపిళ్ళవీధియుఁ ససంభ్రమ సరభసభ్రమద్బహులతిలయంత్ర సవిభ్రమభ్రమిరా ప్రభవ [illegible] కరాభ్రి [illegible] ర్నదభ్రి ఘటాదభ్రిగ్జరాభ్రి మదఘనారావ [illegible] ంబగు గాండ్లవీధియుఁ గొత్తవీధియుం బట్టుకాశప్ప మొదలివీధియుఁ గప్పల్పోలిసెట్టివీధియుఁ నాగప్పమొదలివీధియు [illegible] నేయికార పొన్నప్పసెట్టివీధియు సమగ్రవిద్యావిరసగ్రహంబును వివిధద్విజ పరిగ్రహంబునునై తన్నగరరాజ కంఠాగ్రహారంబగు కృష్ణప్పనాయని యగ్రహారంబును [illegible] పురీసదృశంబగు [illegible] సెట్టివీధియుం గట్టకారయారుమొక మొదలి వీధియుం గారుజనాకీర్ణంబగు కారకుపేటవీధియుం బౌర్కసువీధియు వీరసామిపిళ్ళవీధియు వెంకటమేస్త్రివీధియు భేరీవణిగ్జనాస్పదంబులగు తంబుసెట్టి లింగిసెట్టి ముత్తుమారిసెట్టులవీధులును లబ్బలవీధియుఁ వేశ్యాజనాధికాలో

కనీయంబు నోడకాలువీధియు నుత్సవావసర విమానకాయమాన-
వితాన విలంబమాన వివిధకాంస్యపాత్రికాలంకృతంబు నత్యుచ్చం
బునగు కచ్ఛాలేశ్వరునిగుడియు విమలసలిల పరిష్కరిణియగు పు
ష్కరిణియుంగలిగి యనసురనరమనవారివీథియుఁ బెద్దపాళమ్మయ
ను గ్రామదేవత గుడియును గజవదన సదనంబునుం గుదురుకొన
రమణీయంబగు నయ్యప్పసెట్టివీధియు సెంగళునీరు పిళ్ళారిగుడివీథి
యు హూణజనసందోహమందిర సుందరంబగు నైనియప్పని వీథి
యుఁ దాదృశంబులగు శంభుదాసు శౌకముత్తుమలయప్ప యప్పా
మేస్త్రీ డైమిస్సుజై మిస్సులవీథులును సమస్తప్రశస్త నిస్తులాస్తోక
వస్తువిస్తాల శ్వేతకాయ వార్ధుషికనికాయవాణిజ్య సౌధమంటప వి
శాలంబగు పాపమ్మవీథియుఁ నచ్చారప్పనివీథియు నాండియప్పమే
స్త్రీవీథియు వెంకటాచలమొదలివీథియుం ద్యాగరాయపిళ్ళవీథి
యు నిరిశప్పమేస్త్రీవీథియును త్తుంగతరాభంగ శృంగశృంగారమే
దురాది కేశవహరిభవనమంగళంబగు ముంగమ్మవీథియు ముక్కు
ముత్యా [illegible] పార్థసుబ్బరాయమొదలివీథియుఁ బెడ
గుంట్లవీథియు నూతభవనంబులచే దట్టంబై ధర్మరాయ దేవసద
నంబునకుంబట్టగు మిట్టవీథియు మారుకట్టునుంగలిగియుండునందు

కచ్ఛాలేశ్వరప్రకరణము-సప్తదశము.

శా. కచ్ఛాలేశ్వరు నాలయాంతరమునం గన్పట్టుదీపచ్ఛటాం
చచ్చారుచ్ఛవిఁగాయమానములపంచల్ వేల్పులనచ్ఛాచ్ఛతో
ద్యచ్ఛిత్రి ద్యుతిమించు కంచములసాంద్రచ్ఛాయజాజ్వానవి
ద్యుచ్ఛకాప్రి భగనందదీశ్వరుని చిజ్జ్యోతిర్మయత్వప్రథల్. 1

మ. నిబిడాలంకృత పుష్పదామకములు న్మీలద్వితానాగ్రలం
బబహాస్ఫార విచిత్రకాచమయ దీప్యద్దీపయంత్రచ్ఛటా
స్తబకంబుల్కదళీప్రకాండఘటితస్తంభంబులై పందిరుల్
ప్రబలుం దద్విభు నుత్సవంబులఁదలంపం బుష్పప్రక్రియన్. 2

పగడాలవీధిప్రకరణము-అష్టాదశము.

మ. పొగడొందుం బగడాలవీధి నగరింబోల్పారి ముత్యాల పే
టుఁగళాకల్పము నానల్పగృహకూటస్ఫార శాలోచ్చ సౌ
ధగణాకీర్ణము భూరిపోతవణిగుత్తాల పరికీర్ణార్ఘ రా
శి గరీయస్తరమై ధనేశ్వరఘనశ్రీమన్నివాసాకృతిన్. 1

హైమిన్న జైమిన్నవీధుల ప్రకరణము-ఏకోనవింశము.

మ. వెలయున్ బుట్టలబోలిమస్తములటోపీలొప్పఁ జిత్రంపుబొం
తలు నెమ్మేనులఁగప్ప లాగులు పదద్వంద్వంబులోఁజేర్ప వే
డ్కలు సేయుంపుర శ్వేతకాయచయమా హైమిన్నుజైమిన్నువీ
ధుల నంభోనిధిఁబాసి యందలరుపాథోమానుషప్రక్రియన్. 1

వేశ్యాప్రకరణము-వింశము.

శా. ఇంపున్సొంపును బెంపుసంపద నిలింపైణాక్షులగ్గింపఁగా
శంపాభల్లీలసన్నఖంపచకుచల్చాంపేయ నాసల్చల
ద్ఝుంపాతాళవనోజ్ఞనాట్యభరతాచార్య స్తుతశ్రీల సూ
ర్యంపశ్యల్పురి వేశ్యలుందురు ఘనంబౌనోడకాల్వీధిలోన్. 1

సీ. పెదవిమెదల్చిరా మృదులపల్లవరాగ
తుములమరందబిందువులుచిందుఁ
గన్నులల్లార్చిరా కమలకాండోజ్జ్వలో
త్పలశిలీముఖవిభావములుగురియుఁ

గాలుకదల్చిరా కలహంసకక్వాణ
కమనీయలాస్య వైఖరులు నెరయఁ
గేలుమలంచిరా [illegible]
లీలాభినయసముల్లేఖలలరు
గీ. మేనుమొలఁగించిరా సరసానుబంధ
రతిమనోజ్ఞాంతరంగహారములు వఱలు
వెలయు విస్ఫురినోడకాల్ప్వధిలోనఁ
జెలఁగు వెలయాండ్రు స్మరజయశ్రీలుగారే. 2

మ. లలితామూల్యతనూవిలాస గుణజాలం బుల్లసాలించి యు
జ్జ్వలనైపథ్య మనోజ్ఞవిభ్రమము నెంచందీమఁగాఁగూర్చియా
వలితాపాంగ శిలీముఖావళియు వ్రాతంబు వేఁటాడు న
ట్లలరున్సంజలనిల్చి వాఁకిళుల వేశ్యావారమవ్వీధిలోన్. 3

మ. కలగానామృత వృష్టిఁగంబములు శాఖాపత్రపుష్పచ్ఛటా
కలనన్మించఁగ లాస్యవిభ్రమ కలాకల్పంబులన్సభ్యులు
జ్జ్వలచిత్రార్తిఁ బూనఁజేయుదు రుదంచల్లీలనవ్వీట వే
శ్యలు నానాసభల న్మనోభవుని మాయామంత్రశక్తుల్బలెన్ 4

రాక్షసాంగార పరికరణము-ఏకవింశము.

గీ. పురిని ముత్యాలపేటసూత్రమునఁదుఁ
గోటకడరాక్షసాంగార కూటతతులు
కొండలనలొప్పు లక్ష్మిసీక్రోడకలనఁ
బుడమి నీలాంబరియొంగెఁ బొలుపుగాంచు. 1

కప్పలపోలిసెట్టివీథీప్రకరణము-ద్వావింశము.

మ. ప్రణుతింపందగి యొప్పునప్పురిని గప్పల్పోలి సెట్టిప్పవీ
థిని నాముత్తెపుపేట నాభియనబందిగ్రాహముల్చేసి కా
ర్కొను టాటోటులు జారులుం గలహకారుల్లోనుగాఁబట్టిమే
ల్గను కొత్వాలుది కొల్వుకూటమది సాహూద్దండనీతిస్థితిన్. 1
చ. చలిగొనుచేమగోగవిసి శాకినిమున్గయు మెంతిచుక్క బ
చ్చలిలులును దోసమావి పనసల్చి[illegible]కా[illegible]పొట్ల బీరవం
గలు సొరగుమ్మడుల్కదలి కాయలుచిక్కుడుకాయలాది కూ
రలుమఱిమాంసముల్పలు దెఱంగులుపొల్పుగమారుకట్టునన్. 2

బందీశాలాప్రకరణము-త్రయోవింశము.

పంచపాదిమత్తేభము.

ప్రకటాటోప భయంకరంబు వికటప్రాకారగుప్తంబు దీ
ప్రకవాటంబు బహిర్విటంకతటలంబ ప్రాణస్పృత్పాశయం
త్రికలాపంబు నివాతకూట పటలాంతన్యస్తబందీజనా
ఘకఠోరంబటు యొప్పు నప్పురి జయల్ఖానాయనుముత్యాలపే
టకు దగ్భాగమున న్మహాసరకవాటప్రోత్కటాభీలమై. 1
మ. మలమూత్రాక్తమలీమసాంగులు పరిమ్లానాస్యనిమ్నాక్షులా
విలలోలప్రవికీర్ణకేశభరులు ద్వేలాంత్రయంత్రాభగా
త్రులు జీర్ణన్మలినాల్పకర్పట పరీతుల్గానబందీలు నా
కులతంజెంది వసింతురందు [illegible]భృజ్జనప్రేష్యలన్. 2